లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:323 గురువారం ,15-1-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# పవన్‌ను అభినందించిన
# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**అమరావతి (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. జపనీస్ యుద్ధ క్రీడ 'కెంజుట్సు'లో పవన్ కల్యాణ్ అధికారిక ప్రవేశం పొంది అరుదైన ఘనత సాధించడం పట్ల ప్రధాని మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక అభినందన సందేశాన్ని పంపారు. రాజకీయాలు, సినిమా రంగాల్లో అత్యంత బిజీగా ఉంటూనే, దశాబ్దాలుగా మార్షల్ ఆర్ట్స్‌లో పవన్ చూపిస్తున్న అంకితభావం, క్రమశిక్షణ ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ కొనియాడారు. ప్రధాని మోదీ తన సందేశంలో, "జపనీస్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో మీరు సాధించిన విజయాల గురించి తెలుసుకున్నాను. కెంజుట్సులో అధికారిక ప్రవేశం ద్వారా ఘనత సాధించినందుకు నా హృదయపూర్వక అభినందనలు. ప్రజా జీవితం, సినిమా కెరీర్‌లో బిజీగా ఉంటూనే క్రమశిక్షణతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం ప్రశంసనీయం. మీ దశాబ్దాల సాధన యువతరానికి గొప్ప సందేశాన్ని ఇస్తుంది. వృత్తిపరమైన బాధ్యతలు కొత్త విషయాలు నేర్చుకోవడానికి అడ్డంకి కాదని మీరు నిరూపించారు" అని పేర్కొన్నారు. యుద్ధ కళలకు శారీరక బలంతో పాటు మానసిక సమతుల్యత, సహనం, స్వీయ నియంత్రణ ఎంతో అవసరమని, ఇంతటి కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం పవన్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. 'ఫిట్ ఇండియా' వంటి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ వంటి ప్రజా ప్రతినిధులు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.?

**ప్రధాన మంత్రి అభినందనలు గొప్ప గౌరవం: పవన్ కల్యాణ్**

ప్రధాని నరేంద్ర మోదీ పంపిన అభినందన సందేశం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రధానికి కృతజ్ఞతాపూర్వక లేఖను పంపించారు. "మోదీజీ పంపిన ఆత్మీయ సందేశం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. మీ ప్రేమపూర్వక సందేశం నాకు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది. యుద్ధ కళల పట్ల క్రమశిక్షణ, ఏకాగ్రత నా జీవిత ప్రయాణంలో ఏళ్లుగా అంతర్భాగంగా ఉన్నాయి. ఇవి శారీరక వ్యాయామంతో పాటు ఒత్తిడిని తట్టుకునే శక్తినిస్తాయి" అని పవన్ తన లేఖలో వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రధాని మోదీ తీసుకొచ్చిన 'ఫిట్ ఇండియా' వంటి కార్యక్రమాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని పవన్ ప్రశంసించారు. "మీ నాయకత్వంలో బలమైన, దృఢమైన



భారతదేశం నిర్మితమవుతోంది. మీలాంటి గొప్ప నాయకుడి నుంచి లభించిన ఈ ప్రోత్సాహం, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలన్న నా సంకల్పానికి మరింత బలాన్నిస్తుంది. ప్రతి అడుగులో మీరు ఇస్తున్న మద్దతుకు రుణపడి ఉంటాను," అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ ఇరువురు నేతల మధ్య జరిగిన ఈ ఆత్మీయ సంభాషణ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## గొల్లపూడి లో అంగరంగ వైభవంగా
# సంక్రాంతి సంబరాలు

**- భోగి మంట అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం**
**-తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు**
**- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

గొల్లపూడి (లక్ష్యం న్యూస్)





గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ.. రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసుపుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అదే భావంతో రైతులు తమ బాధాకర అనుభవాలకు ముగింపు పలుకుతూ కొత్త నమ్మకం, భరోసాతో ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. సంక్రాంతి పండుగకు వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి పండుగ చేసుకుంటారన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలామంది రైతులు పట్టాదారు పుస్తకాల విషయంలో క్షోభ పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలు అందిస్తుందన్నారు. రైతులు పాత పట్టాదార్ పాస్ పుస్కకాలను బోగి మంటల్లో వేసి పండుగ జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పాలనను అందిస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులను 24 గంటల్లో రైతు ఖాతాల్లో వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.. రాష్ట్రంలో యువతీయువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తుందన్నారు. తెలుగు ప్రజల జీవితాల్లోని కష్టాలు భోగి మంటల్లో దగ్ధమై, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి వెల్లివెరియాలని ఆకాంక్షించారు.. అందరి మనోభావాలను గతంలో దెబ్బతీసారని.. అలాంటి ఆలోచనలు మంటల్లో కాలిపోవాలని ఆశిస్తున్నానని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేసారు.

శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూడ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ శాంతి, సుస్థిరతలతో సంక్రాంతి జరుపుకుంటున్నారు. భోగి మంటల్లో పాత పుస్తకాలను వేసి భోగి పండుగను జరుపుకుంటున్నారన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబంలో పండుగ వెలుగులు నిండాలని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు.

ముందుగా గొల్లపూడి వన్ టౌన్ సెంటర్ లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లు కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించారు

## ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు
## :సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**- ఎద్దుల బండిపై వచ్చి పండుగను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.భోగి త్యాగానికి, పునరుత్థానానికి ప్రతీక మంత్రి సత్య కుమార్ యాదవ్**
**- మన సంస్కృతి మన భవిష్యత్ మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్య**
**- భోగి పండుగతో ప్రజల జీవితం కొత్త దిశలో సాగాలి మంత్రి**
**- కీలు గుర్రాలు గురవయ్యలతో కలిసి నర్తించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**
**- డ్రమ్స్ వాయించి కళాకారులను ప్రోత్సహించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**



ధర్మవరం జనవరి 14 (లక్ష్యం న్యూస్)

సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా కాలేజ్ సర్కిల్ నుంచి ఎద్దుల బండిపై కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకొని అందరి మన్ననలు పొందారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తదుపరి భోగి మంటలు వెలిగించి పండుగకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భోగి అనేది మకర సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ. ఇది పాత అలవాట్లు, కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలు, కొత్త వెలుగులతో జీవితం ప్రారంభించడానికి సంకేతం. భోగి అంటే త్యాగం, విసర్జన, వెలుగు, వేడి, విశ్వాసం. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలను భోగి మంటల్లో కాల్చి, ఉత్తరాయణంలో సుఖసంతోషాల దిశగా పయనించే పండుగ ఇది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ, అలాగే ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక భోగి సంక్రాంతి శుభాకాంక్షలు.అని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. రైతు జీవితం, పశుసంపద ప్రాముఖ్యత, గ్రామీణ ఐక్యతను గుర్తుచేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయి. అని పేర్కొన్నారు. అనంతరం హరిదాసు గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, వూరుములు వంటి సంప్రదాయ కళారూపాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అలాగే మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్, తోలుబొమ్మలాట, సోలార్, అగ్రికల్చర్, హార్టికల్చర్ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. కీలుగుర్రాలు, గురవయ్యలు, వూరుములు కళాకారులతో కలిసి మంత్రి స్వయంగా నృత్యాలు చేయడం, డ్రమ్స్ వాయించడం ద్వారా అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలతో మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్న మంత్రి. ఈ సహజమైన భాగస్వామ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్
# 81వ రోజు ప్రజాదర్బార్

-పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలు
-ప్రజల నుంచి వినతులు స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ

నారావారిపల్లె, జనవరి 14 (లక్ష్యం న్యూస్)

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగి వేళ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్.. వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. వారసత్వంగా తమకు సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిరుమలలో అంగప్రదక్షిణ భక్తులకు ఆఫ్ లైన్ ద్వారా టోకెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షిణ భక్తబృందం' ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. చిత్తూరు జిల్లా నింద్రమండలం, కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని బి.శ్రీనివాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో 150 ఎస్టీ ఎరుకుల కుటుంబాలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, ఆయా కుటుంబాలకు ఒకే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ



ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆఫీసర్లకు ఇతర ఉద్యోగుల మాదిరిగానే వైద్య సదుపాయంతో పాటు శ్రీవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్ సూపర్ వైజర్లు, పార్ట్ టైం సూపర్ వైజర్లకు డీఈఎస్ విభాగంలో తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్స్ అసోసియేషన్(ఏపీఈఎస్ సీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. వారసత్వంగా సంక్రమించిన తమ రెండెకరాల భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె.పార్వతి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## నెల్లూరు పెన్నానది వద్దున గొబ్బెమ్మల పండుగకు పటిష్ట ఏర్పాట్లు - మంత్రి నారాయణ

నెల్లూరు (లక్ష్యం న్యూస్)

నెల్లూరు జిల్లాలో పవిత్రమైన పెన్నానది తీరంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే గొబ్బెమ్మల పండుగ ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ బుధవారం అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతు గొబ్బెమ్మల పండుగకు సుమారు 15 వేల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు..కార్పొరేషన్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, టూరిజం మరియు దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు...భక్తుల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. నీటి అంచున పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గొబ్బెమ్మల పండుగ నిర్వహించే ఏటి ప్రాంతంలో స్వయంగా మనిషిని దింపి నీటి లోతును పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు...రద్దీకి అనుగుణంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతులను



కల్పించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..."పెన్నా నది వద్దున ప్రతీ ఏటా గొబ్బెమ్మ పండుగ నిర్వహించడం మన ఆనవాయితీ అని..ఈ పండుగకు 15 వేల మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు, జాగ్రత్తలు, భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఏటిలో నీటిపాయ ఉన్నందున ఈసారి ఒకపక్కే గొబ్బెమ్మల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు... భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాము," అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆర్డీవో అనూష, డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి,52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా మైనుద్దీన్ ..స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీలో క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల కౌంటర్లు

తిరుమల (లక్ష్యం న్యూస్)

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కొండపై పాదరక్షల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా, లగేజీ కౌంటర్ల తరహాలోనే ఆధునిక క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయం వద్ద ఈ నూతన విధానాన్ని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. వెంకయ్య చౌదరి మంగళవారం నాడు ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాదరక్షల నిర్వహణలో భక్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు ముగింపు పలకాలనే ఉద్దేశంతో ఈ వ్యవస్థను తీసుకొచ్చినట్లు తెలిపారు. ముందుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 వద్ద పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయగా, భక్తుల నుంచి విశేష స్పందన రావడంతో ఇప్పుడు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో ఈ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇలా పనిచేస్తుంది.. ఈ విధానంలో, భక్తులు తమ పాదరక్షలను కౌంటర్‌లో అప్పగించినప్పుడు, వారికి ఒక క్యూఆర్ కోడ్ ఉన్న స్లిప్ ఇస్తారు. ఆ స్లిప్‌లో పాదరక్షల సంఖ్య, సైజు, భద్రపరిచిన రాక్, బాక్స్ నంబర్ వంటి పూర్తి వివరాలు ఉంటాయి. భక్తులు తిరిగి వచ్చి స్లిప్‌ను స్కాన్ చేయగానే, వారి పాదరక్షలు ఎక్కడ ఉన్నాయో సిబ్బందికి వెంటనే తెలిసిపోతుంది. దీంతో చాలా



తక్కువ సమయంలోనే వాటిని సులభంగా తిరిగి పొందవచ్చు. గతంలో పాదరక్షలన్నీ ఒకేచోట కుప్పలుగా ఉండటంతో 70 నుంచి 80 శాతం మంది మాత్రమే వాటిని తీసుకెళ్లేవారని, కానీ ఈ కొత్త విధానంతో ఇప్పుడు దాదాపు 99 శాతం మంది తమ పాదరక్షలను తిరిగి సేకరిస్తున్నారని అదనపు ఈవో తెలిపారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తన సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టును పూర్తిగా అమలు చేస్తోందని ఆయన వెల్లడించారు. భక్తుల సౌకర్యం, తిరుమల పరిశుభ్రత పరంగా దేశంలోని ఆలయాల్లో ఇది ఒక ఉత్తమ విధానంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో భాగంగా, భక్తులు తమ పాదరక్షలను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా, కేవలం నిర్దేశిత కౌంటర్లలోనే జమ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. సత్యనారాయణ, ఇతర టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## మాగుంట లేఅవుట్లో మేనియా థి సెలూన్ గ్రాండ్ ఓపెనింగ్: పొంగురు షరిణి

**- మాగుంటలేఔట్ లోని మేనియా థి సెలూన్ నెల్లూరు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారాయణ కుమార్తె షరీణి**
**- భవిష్యత్తులో మరిన్ని బ్రాంచీలను స్థాపించి, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్ష**

నెల్లూరు (లక్ష్యం న్యూస్)

నెల్లూరు మాగుంటలేఔట్ లోని మేనియా థి సెలూన్ నెల్లూరు ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరిణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా షరీణి మాట్లాడుతూ, నగరంలో నూతన వ్యాపారాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలియజేశారు. ఈ సెలూన్ షాప్



భవిష్యత్తులో మరిన్ని బ్రాంచీలను స్థాపించి, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల సంతృప్తిని సాధించాలని సూచించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం ,15-1-2026

# చెడును దహనం చేసేది భోగి..



తాడేపల్లి:(లక్ష్యం న్యూస్)

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక అని అన్నారు.
వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు. చెడును దహనం చేస్తూ భోగి, సంతోషానికి , సంవృద్ధికి స్వాగతం పలుకుతూ సంక్రాంతి, పశు సంపదను ప్రేమిస్తూ కనుమ... మీకు, మీకుటుంబ సభ్యులకు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు.మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక.భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకువచ్చాయి. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు

# వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భోగి సంబరాలు

తాడేపల్లి: (లక్ష్యం న్యూస్)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ జారీ చేసిన జీవో కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. వారు ఏమన్నారంటే..
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి రైతుల పండుగ, భోగి మంటల్లో పనికిరాని వస్తువులను దగ్ధం చేసే సంప్రదాయానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ జీవోలను భోగి మంటల్లో దగ్ధం చేశాం. కార్పొరేట్ సంస్థలకు భూములు కారుచౌకగా కట్టబెడుతూ, ప్రజల ఆందోళనలను పట్టించుకోకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు తెరలేపడం దుర్మార్గం. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన చేయకపోతే, ఓటు అనే వజ్రాయుధంతో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయం.
ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. వైయస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించగా, వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడాన్ని ప్రజలు సహించబోరు.
మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా భోగి మంటల ద్వారా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశాం. వైయస్ జగన్ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండుగలా నిర్వహించారు, ప్రస్తుతం రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బలవంతపు భూసేకరణతో రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ తీరు దుర్మార్గం.మంగళగిరి ఇన్‌చార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ దుర్మార్గమైన చర్యలతో రైతులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామాల్లో వెలుగులు కనుమరుగయ్యాయి, ప్రజావ్యతిరేక పాలనను కూకటి వేళ్లతో పెకిలించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ప్రజలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు




**అమరావతి (లక్ష్యం న్యూస్)**సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం "మకర సంక్రాంతి" సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని కోరుకుంటున్నాను. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను. సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు.

## ముత్తుకూరులో సంక్రాంతి శోభ:

# ఈపూరు విరూపాక్ష స్వామిని దర్శించిన మంత్రి నారాయణ

- మంత్రి నారాయణ కుటుంబ సభ్యులను ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు
- ఆలయ పునరుద్ధరణకు విరాళం
- ఎమ్మెల్యే సోమిరెడ్డి కోరికపై మంత్రి నారాయణ పిల్లల తరపున 25 లక్షల విరాళం
- 72 ఏళ్ల కుటుంబ సంప్రదాయం: ఈపూరు విరూపాక్ష ఆలయంతో మంత్రి నారాయణ గారికి ప్రత్యేక స్థానం.
- టీటీడీ నిధులతో పునర్వైభవం: ఆలయ అభివృద్ధికి అదనంగా 45 లక్షల కేటాయింపు.

ముత్తుకూరు ,(లక్ష్యం న్యూస్)

ముత్తుకూరు (మం) ఈపూరు గ్రామంలో వెలసిన శ్రీ విరూపాక్ష స్వామి వారిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ కుటుంబ సభ్యులతో బుధవారం దర్శించుకున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో మంత్రి దంపతులు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మరియు నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు."ఈపూరు విరూపాక్ష ఆలయంతో మా కుటుంబానికి 72 ఏళ్ల సుదీర్ఘ అనుబంధం ఉందని... గత ఏడు దశాబ్దాలుగా మా కుటుంబ సభ్యులందరం ఇక్కడ స్వామివారికి అభిషేకాలు నిర్వహించడం ఒక ఆచారంగా వస్తోందన్నారు..."గత ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా పూర్తిగా చితికిపోయిందని. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ పురోభివృద్ధి వైపు పయనించాలని, ప్రజలందరి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలని భగవంతుడిని కోరుకున్నట్లు.."ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో సంక్రాంతి వెలుగులు నిండాలని ఆకాంక్షించారు...స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి కోరిక మేరకు, ఈ పురాతన ఆలయ పునరుద్ధరణ కోసం నా పిల్లలు 25 లక్షల రూపాయల విరాళాన్ని అందజేస్తున్నారని. అలాగే టీటీడీ (ఋణ) నుంచి మరో 45 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.."ఈ నిధులతో ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భోగి మంటల సాక్షిగా వెల్లివిరిసిన సంస్కృతి: వేడుకల్లో మంత్రి నారాయణ కుమార్తె షరిణి

- భోగి వేడుకల్లో మంత్రి నారాయణ కుమార్తె సందడి
- సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట
- 10వ డివిజన్ లో టీడీపీ ఇన్చార్జి కాకర్ల తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు
- సరికొత్త ఉత్సాహంతో భోగి వేడుకలు: మంత్రి కుమార్తె షరిణి ప్రత్యేక ఆకర్షణ

నెల్లూరు (లక్ష్యం న్యూస్)

10వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ కాకర్ల తిరుమల నాయుడు ఆధ్వర్యంలో జరిగిన భోగి వేడుకల్లో మంత్రి నారాయణ కుమార్తె షరిణి భోగి సంబరాల వేడుకల్లో పాల్గొన్నారు.. ముందుగా డివిజన్ ప్రజలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు ..అనంతరం సంప్రదాయ వేడుకల పట్ల తన గౌరవాన్ని చాటారు. స్థానికులతో కలిసి భోగి మంటలు వెలిగించి, వేడుకల ప్రత్యేకతను కొనియాడారు.ఈ సందర్భంగా షరిణి మాట్లాడారు నగర మరియు జిల్లా ప్రజలకు ఆమె భోగి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు..



అనంతరం భోగి మన సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు మన సాంప్రదాయకాన్ని భావి తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసెండెంట్ వెంకట్ రావు,జనరల్



సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, నాయకులు గురుప్రసాద్, వెంకట్రావు, మల్లికార్జున, హరిబాబు, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతికి ప్రతీకగా భోగి పండుగ - మంత్రి నారాయణ

- జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు మంత్రి నారాయణ గారు ప్రత్యేక శుభాకాంక్షలు
- నగరంలోని పలు ప్రాంతాల్లో భోగి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ కుటుంబం
- మంత్రి నారాయణ కుటుంబం భోగిలో సంప్రదాయ శోభ: వేడుకల్లో ప్రత్యేకం

నెల్లూరు (లక్ష్యం న్యూస్)

భోగి పండుగ సందర్భంగా జిల్లా మరియు రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలలో కీలకమైనదని పేర్కొన్నారు, ఈ పండుగ కొత్త వెలుగులను, ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. భోగి మంటలు మనలోని చెడును, ప్రతికూలతను తొలగించి, కొత్త ఆశలకు, సానుకూలతకు స్వాగతం పలుకుతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.భోగి పండుగను పురస్కరించుకొని నగరంలోని స్మార్ట్ స్ట్రీట్ బజార్ , బాలాజీ నగర్ మరియు రంగనాయకులపేట, మూలపేట ,రాజేంద్రనగర్.. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో మంత్రి నారాయణ కుటుంబం సమేతంగా పాల్గొన్నారు.సతీమణి రమాదేవి, కుమార్తె షరిణి, నారాయణ విద్యా సంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సన్నిహితులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ముచ్చటించి, వారిని ఉద్దేశించి మాట్లాడారు. భోగి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక



అనురాధ , స్థానిక టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్కిల్ స్కామ్ కేసు మూసివేత అత్యంత హేయం

తాడేపల్లి:(లక్ష్యం న్యూస్)

స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలతో సహా దొరికిపోయినా, తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సీఎం చంద్రబాబు, నిస్సిగ్గుగా ఆ కేసు మూసివేయించుకున్నారని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఆక్షేపించారు. ఇప్పటికే ఫైబర్‌నెట్ కేసు, లిక్కర్ కేసు మూసివేయించుకున్న చంద్రబాబు, ఇప్పుడు అత్యంత హేయంగా స్కిల్ కేసు కూడా క్లోజ్ చేయించుకున్నారని ఆయన గుర్తు చేశారు. డొల్ల కంపెనీలకు రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులు మళ్లించి, అక్కణ్నుంచి వాటిని తన ఖాతాలో వేసుకున్న చంద్రబాబు, అన్ని ఆధారాలతో సహా దొరికి, జ్యుడీషియల్ రిమాండ్‌లో జైల్లో గడిపినా, ఇప్పుడు నిర్లజ్జగా కేసు మూసి వేయించుకున్నారని దుయ్యబట్టారు. రాయలసీమకు తీరని ద్రోహం చేస్తూ, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఆపేసిన చంద్రబాబు, చరిత్రహీనుడని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తని చంద్రబాబు, తాను ఆ ప్రాంత ప్రాజెక్టుల కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేశానని చెప్పడం హేయమని పార్టీ కేంద్ర కార్యాలయంతో మీడియాతో మాట్లాడిన ఆయన చురకలంటించారు.ప్రెస్‌మీట్‌లో ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే..:

స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలు:

201419 మధ్య చంద్రబాబుగారు సీఎంగా ఉన్నప్పుడు జరిగిన భారీ స్కిల్ స్కామ్‌ను మహారాష్ట్రలో జీఎస్టీ అధికారులు గుర్తించడంతో, వెలుగులోకి వచ్చింది. ఆ కేసులో అన్ని ఆధారాలతో చంద్రబాబు దొరికిపోయారు. సీమెన్స్ కంపెనీ కూడా తమకు ఆ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చింది. ప్రభుత్వ నిధులు రూ.371 కోట్లు డొల్ల కంపెనీలకు వెళ్లాయని తేల్చారు. అంత పక్కాగా ఆధారాలు దొరకడంతో, చివరకు చంద్రబాబు జైలుకు కూడా వెళ్లారు. తీవ్ర అనారోగ్య కారణాలు చూపి, ఆయన బెయిల్ పొందారు. తర్వాత తిరిగి అధికారంలోకి రావడంతోనే, దేశంలో ఎక్కడా, ఎప్పుడూ జరగని విధంగా, నిస్సిగ్గుగా తనపై నమోదైన కేసులను ఒక్కొక్కటిగా మూసి వేయించుకుంటున్నారు. ఈ కేసులో ఆరోపణలు వాస్తవం కాదంటూ (మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్) సీఐడీ ఇచ్చిన తుది నివేదికను పరిగణలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు, కేసు మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇది నూటికి నూరు శాతం చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగమే.

చంద్రబాబు రాయలసీమ ద్రోహి:

రాయలసీమ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వ వైఖరి ఆక్షేపణీయం. తెలంగాణ సీఎంతో కుమ్మక్కై, రాయలసీమకు ఎంతో కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను ఆపేశారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 800 అడుగుల స్థాయిలో కూడా నీరు తరలించేలా, ఆ స్కీమ్ చేపట్టిన నాటి సీఎం శ్రీ వైయస్ జగన్, వేగంగా పనులు కొనసాగించారు. ఇప్పుడు ఆ ఇరిగేషన్ పథకాన్ని సీఎం చంద్రబాబు, తన ప్రయోజనాల కోసం ఆపేశారు. కాగా, కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతోంది. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు మాదిరిగానే మంత్రి రామనాయుడు కూడా అబద్ధాలు చెబుతున్నారు. కానీ మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పిడికెడు మట్టి తీయలేదు. చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. ఇటీవల వైయస్ఆర్‌సీపీ ఈ విషయంలో సవాల్ చేసినా కూటమి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదు.

మా పార్టీ నేతలను ఎందుకు అడ్డుకున్నారు?:

నిన్న (సోమవారం) నెల్లూరు జిల్లాలో వైయస్ఆర్‌సీపీ



నేతలు కండలేరు ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్తుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంది? ప్రాజెక్టులపై గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం మా నాయకులను చూసి ఎందుకు భయపెడుతోంది? మీ ఆంతర్యం ఏమిటో చెప్పాలి. జగన్‌గారి హయాంలో సోమశిల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చేది. సోమశిల నుంచి కండలేరుకు ఒక్క టీఎంసీ మాత్రమే వెళ్తోంది. దాన్ని 24 వేల క్యూసెక్కులకు పెంచాల్సిన అవసరం ఉంది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క పని కూడా చేయలేదు.

ప్రజల సంక్షేమం మా బాధ్యత. ప్రాజెక్టులను పరిశీలించేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారు? ఈ పండగ అయిపోయేలోగా అన్ని పార్టీలను ప్రాజెక్టుల వద్దకు తీసుకెళ్లి మీరు చేసిన పనులు చూపించాలి. ఈనెల 19లోగా మమ్మల్ని తీసుకెళ్లకపోతే, రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను వైయస్ఆర్‌సీపీ నేతలు సందర్శిస్తారు. ఇందుకోసం యుద్ధానికైనా సిద్ధం అని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.




# భోగిమంటల్లో కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీల దగ్ధం

కర్నూలు:(లక్ష్యం న్యూస్) కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా ఘన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను భోగిమంటల్లో దగ్నం చేస్తూ వైయస్ఆర్‌సీపీనేతలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోవైయస్ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీ ఎస్వీ మోహన్ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ, ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల హామీలను కాగితాలకే పరిమితం చేసిన కూటమి ప్రభుత్వ పాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు.భోగి పండుగ రోజున ప్రజల ఆశలను కాల్చివేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజా సమస్యలపై వైయస్ఆర్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్వీ మోహన్ రెడ్డి గారు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెడును దహనం చేసేది భోగి..

# తన కేసులపై తానే తీర్పు ఇచ్చుకున్న చంద్రబాబు



కాకినాడ: (లక్ష్యం న్యూస్)

మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ పేరుతో తన మీదున్న కేసులను తానే ఎత్తేయించుకున్న సీఎం చంద్రబాబు తీరుపై మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... తన కేసులపై తానే తీర్పు ఇచ్చుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో సంక్రాంతి కానుక పేరుతో ప్రజలకు పప్పు బెల్లాలు పంచిన బాబు.. ఇప్పుడు తనకు తానే సంక్రాంతి కానుక ఇచ్చుకున్నారని ఆక్షేపించారు. చంద్రబాబు చర్యలతో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలను జేబు సంస్థలుగా మార్చుకున్న చంద్రబాబు... వ్యవస్థలను నీరుగారుస్తున్నారని మండిపట్టారు. తనపై ఉన్న కేసుల్లో దోషా? కాదా? అన్నది కోర్టులు తేల్చాలే తప్ప చంద్రబాబు కాదని తేల్చి చెప్పారు. ఒకవైపు కూటమి నేతలు పీకలు కోసే ఘోరాలు చేస్తుంటే... మరోవైపు వైయస్సార్సీపీ నేతలు కేకులు కోసినా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. చివరకు టెంకాయ కొట్టినా కేసు పెట్టే దుస్థితి వచ్చింది.. ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమన్న కన్నబాబు... ఇందుకు సహకరిస్తున్న అధికారులు న్యాయసమీక్షకు సిద్ధంగా ఉండాలని తేల్చి చెప్పారు. ఇచ్చిన హామీల అమల్లో విఫలమైన చంద్రబాబు.. చట్ట వ్యతిరేకంగా లాటరీ, ఆన్ లైన్ గేమింగ్ తో సంపదసృష్టిస్తానడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏ రకంగా న్యాయబద్ధం అని నిలదీశారు.

ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

### తనకు తానే సంక్రాంతి కానుకిచ్చుకున్న చంద్రబాబు..

గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు సంక్రాంతి కానుక పేరుతో పప్పు, బెల్లాలు పంచే చంద్రబాబు ఈదఫా సంక్రాంతి కానుక ప్రజలకు ఇవ్వడం మానేసి... తనకు తానే ఇచ్చుకున్నాడు. రాష్ట్రంలో వందలాది కోట్లు దిగమింగిన స్కిల్ స్కామ్ చాలా సంచలన కేసు. ఈ స్కామ్ ను కేంద్ర ప్రభుత్వం, ఈడీ దర్యాప్తు చేసి కేసు పెట్టింది. ఇందులో ఇన్ వాల్వ్ అయి ఉన్న కొన్ని కంపెనీల ప్రతినిధుల ఆస్తులను కూడా జప్తు చేసింది. ఈ కేసు మూలాలు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయం వరకు ఉన్నాయని ఆధారాలతో సహా బయటపెట్టింది. ఈ కేసులో పక్కదారిపట్టిన డొల్ల కంపెనీలకు వెళ్లిన నిధులు.. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఖాతాలోకి కూడా వచ్చాయని ఆరోజు ఈడీ తేల్చింది. అలాంటి కేసును నిన్న చంద్రబాబు నాయుడు తనకు తానే ఎత్తేయించుకున్నాడు. ఈ కేసులో చంద్రబాబే నిందితుడు ఆయనే న్యాయవాది, ఆయనే తీర్పులిచ్చుకునే న్యాయమూర్తిలా వ్యవహరిస్తూ తన మీద కేసులను ఎత్తేయించుకున్నాడు. ఈ చర్య ద్వారా ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారింది ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నాయకుడు తన మీద కేసులను తనే ఎత్తేయించుకుంటూ ఈ దేశానికి ఏ రకమైన మెసేజ్ ఇస్తున్నాడంటే.. ఇదొక ఆనవాయితీగా తీసుకునే పరిస్థితి కల్పించాడు. అవినీతి జరిగిందని కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆనాటి సీఐడీ అధికారులు తేల్చి ఆధారాలతో సహా కేసు పెడితే.. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని చెప్పి కేసులన్నీ ఎత్తేస్తున్నారు. చంద్రబాబు గారూ ఇది దేనికి సంకేతం? సుదీర్ఘకాలం పరిపాలన అనుభవం ఉన్న మీరు ఇలా చేయడం వ్యవస్థలను పరిహారం చేయడం కాదా? వ్యవస్థలను నీరుగార్చడం కాదా? మీరు దోషా? నిర్దోషా? అని కోర్టుల్లో తేలాల్సి ఉంది. కానీ మీ దర్యాప్తు సంస్థలని వ్యక్తిగత సంస్థలుగా మార్చివేసి కావాల్సినట్టుగా రికార్డులు రూపొందికుని, సుప్రీం కోర్టులో కూడా వాదనలు జరుగుతున్న ఈ స్కిల్ స్కామ్ కేసుని మీరు ఎత్తేసుకోవడం ప్రజానీకానికి చాలా ఆశ్చర్యంగా ఉంది.

### మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ పేరుతో కేసులు ఎత్తివేత...

కానీ మీ అనుకూల పత్రికల్లో మాత్రం సంక్రాంతి కానుక కింద ఉద్యోగులకు ఇచ్చే డీఏలు, కాంట్రాక్టర్లకు రూ.1248 కోట్ల చెల్లింపులు సంక్రాంతి కానుక అని రాశారు. అవి సంక్రాంతి కానుకలా? వారి హక్కులా? అది కానుకా? డీఏ పొందడం ఉద్యోగుల హక్కు, అది కానుకవుతుందా?

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయన మీద ఉన్న 8 కేసులు ఎత్తివేశారు. అసైన్డ్ ల్యాండ్స్ కేసును కూడా మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ పేరుతో 25 నవంబరు 2025న ఎత్తివేశారు. అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ కేసును కూడా మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ పేరుతో 25-11-2025 నాడే ఎత్తివేశారు. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ కేసును కూడా క్లియరెన్స్ ఇచ్చేశారు. స్కిల్ డవలప్ మెంట్ కేసును నిన్న అనగా 12-01-2026 నాడు ఎత్తివేశారు. అదే విధంగా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుపై ఇవాల్టి వరకు ఫైనల్ రిపోర్టు ఫైల్ చేయలేదు. 2023లో ఫైల్ చేసిన లిక్కర్ కేసును 01-12-2025న లిఫ్ట్ చేశారు. అదే విధంగా మైనింగ్ కేసును కూడా 27-10-2025న, అసైన్డ్ ల్యాండ్స్ మీద మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన కేసు పై హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ సిద్ధంగా ఉంది. ఇవన్నీ తనకు తానే తీర్పులిచ్చుకుని తీసేస్తున్నాడు. తన చేతిలో అధికారం ఉందని దర్యాప్తు సంస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని ఆడిస్తున్నా, తన మీద తనే కేసులు తీసేయించుకుంటున్నాడు.

### కేకులు కోసినా కేసులు పెడుతున్న చంద్రబాబు సర్కార్...

మరోవైపు మేకలు కోశారని కేసులు పెడుతున్నాడు. ఎవరైనా పీకలు కోస్తే కేసులు పెడతారు. చంద్రబాబు మాత్రం కేకులు కోసినా కేసులు పెడుతున్నాడు. వైయస్.జగన్ పుట్టినరోజు సందర్భంగా తిరుపతి సమీపంలో కోడిని కోస్తే అది పెద్ద నేరమని ఐదు సెక్షన్లు కింద కేసు నమోదు చేశారు. పుట్టిన రోజు నాడు వైయస్.జగన్ ఫ్లెక్సీ దగ్గర మేకను కోశారని వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా.. థర్డ్ డిగ్రీ ప్రయోగించి ప్రజాస్వామ్యాన్నఅపహాస్యం చేసే విధంగా వారిని నడిరోడ్డుపై నడిపించి తీసుకెళ్లారు. తప్పుడు కేసులు బనాయించి.. అత్యంత దుర్మార్గంగా పోలీసు వ్యవస్థను వాడుతున్నారు. చివరకు టెంకాయ కొట్టినా కేసు పెట్టే పరిస్థితికి వచ్చారు. కోడిని కోస్తే తప్పు.. కోడిపందేలు వద్దని హైకోర్టు చెప్పినా వాటిని పండగలో భాగంగా చెబుతున్నారు. మేం సంక్రాంతి సంబరాలకు వ్యతిరేకం కాదు.. కానీ ఇదే మీడియా వైయస్.జగన్ హాయంలో అత్యంత దుర్మార్గంగా వార్తలు రాశారు. కోట్లాది రూపాయలు చేతులు మారుతూ అరాచకం జరుగుతుందని రాశారు. ఇప్పుడు మాత్రం కేపీఎల్(కోడిపందేల లీగ్) పేరుతో అధికార పార్టీ శాసనసభ్యులే నిర్వహిస్తున్నారు. అది కాకుండా విందు, వినోదాలని గొప్పగా రాస్తున్నారు. వైయస్.జగన్ హయాంలో మాత్రం ఇవన్నీ కేసినోలు, జూదం కింద కనిపించాయి. ఈ ప్రపంచంలో మీ అంత దుర్మార్గమైన ప్రచారం చేసుకునేవాళు మరొకరు ఉండరు. మీరు గోబెల్స్ కి అమ్మా మొగుడులా ప్రచారం చేసుకుంటున్నారు.

### సంక్రాంతి పైనా నిస్సిగ్గ ప్రచారం...

అసలు సంక్రాంతిని ఈయన కనిపెట్టినట్లు, మకరరాశిలోకి సూర్యుడ్ని ఈయనే వెళ్లమన్నట్టు బిల్డప్ ఇస్తున్నారు. అసలు సంక్రాంతికి పుట్టినూరు వెళ్లడం అనేది ఈయనే తీసుకొచ్చాడని చెప్పుకోవడం మరింత దుర్మార్గం. అంతకముందు ఎవరూ సొంత గ్రామాలకు వెళ్లడం తెలియదని.. ఈయన తీసుకొచ్చిన సాంప్రదాయాన్ని ఈయనే మొదలుపెడితే మిగిలిన వాళ్లు దాన్ని ఆనవాయితీ చేసుకున్నారని చెప్పడానికి మీకు సిగ్గులేకపోయినా, వినడానికి మాకు మాత్రం సిగ్గుగా ఉంది. హైదరాబాద్ బిర్యానీని సైతం తానే కనిపెట్టానని చెప్పడం దారుణం.

### భవిష్యత్తులో న్యాయసమీక్షకు సిద్ధంగా ఉండాలి..

సుప్రీం కోర్టులో ఉన్న స్కిల్ స్కామ్ కేసుపై మీరు స్ట్రాంగ్ గా నిలబడి పోరాటం చేయాల్సింది పోయి మీకు మీరే సర్టిఫికేట్ ఇచ్చేసుకుంటే సరిపోతుందా? ఈ స్కామ్ లన్నీ వైయస్సార్సీపీ న్యాయపోరాటం చేయడం ఖాయం. మీరు కేసులు ఎత్తేసుకున్నా మీకు సొంతపార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్న కొంతమంది అధికారులు, మీకు సహకారం అందించిన వాళ్లందరూ కచ్చితంగా భవిష్యత్తులో న్యాయసమీక్షకు సిద్ధంగా ఉండాల్సిందే. చట్టాలు అంటే గౌరవం లేదు, దాన్ని ఔన్నత్యాన్ని కాపాడాలనే ఆలోచన లేదు. సమాజానికి, రాష్ట్రానికి దుష్ట సాంప్రదాయాన్ని పరిచయం చేస్తున్నారు. అధికార పీఠంపై ఉన్నవాడు తనమీద ఉన్న ఎన్ని మచ్చులునైనా తీసేసుకోవచ్చు. ఇదే పరిస్థితి కొనసాగితే చట్టాలంటే ఏం గౌరవం ఉంటుంది? వైయస్.జగన్ హయాంలో మీరు కాకినాడ సెజ్ రైతుల మీద పెట్టిన కేసులను, కాపుల మీద మీరు అక్రమంగా పెట్టిన కేసులను తీశారే తప్ప ఆయన మీద కేసులను తీసేయలేదు. మీరు మాత్రం సామాన్య జనాలను వేధించుకు తింటూ.. కోళ్లను, మేకలను కేశారని కేసులు పెడుతూ.. మీ మీద ఉన్న అతిపెద్ద స్కామ్ కేసులను తీసేయించుకుంటున్నారు. భారతదేశ చరిత్రలో తన మీదున్న కేసులను తనే తీసేయించుకున్న ముఖ్యమంత్రి మీరు తప్ప మరొకరు లేరు. అసలు ఏ కేసులో జైలుకు వెళ్లాడో ఆ కేసులోనే మీరు మీ నిర్దోషత్వాన్ని నిరూపించుకోలేకపోతే ఎక్కడుంది మీ నిజాయితీ. మీ మీద దుర్మార్గంగా కేసు పెట్టారని పత్రికలలో రాయించిన మీరు.. అదే నిజమైతే మీరు కోర్టుల్లో నిలబడి ఆ విషయాన్ని చెప్పించాలి. ఆ విషయాన్ని చెప్పాల్సింది కూడా కోర్టులే. వేల కోట్ల రూపాయిల స్కామ్ లకు జరిగిన కేసులన్నింటినీ రాత్రికి రాత్రే అధికారం మీ చేతిలో ఉంది కదాని ఎత్తేయించుకుంటున్నారంటే మీరు ఎంత భయపడుతున్నారో అర్థం అవుతుంది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ బీ వెంకటేశ్వరరావు చెప్పినట్లు... వైయస్.జగన్ అంటే ఈ ప్రభుత్వానికి భయం. ప్రభుత్వం తప్పుడు పనులు చేస్తూ... ప్రజల ఆస్తులను దోచుకుంటూ ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టే అవినీతి కార్యక్రమం చేస్తోంది. అందుకే ఈ ప్రభుత్వానికి వైయస్.జగన్ అంటే భయం.

### తొలివిడత రైతులకు న్యాయం చేయకుండానే...

అమరావతిని ముంపు ప్రాంతంలో కడుతున్నారు.. అది గుంటూరు, విజయవాడ మధ్య కట్టుకోవచ్చు కదా అంటే వైయస్.జగన్ మీద విపరీతంగా బురద జల్లుతున్నారు. అమరావతిని ఒక్క వైయస్.జగన్ మాత్రమే తప్పు పట్టారా? మీ సొంత ఛానెళ్లలోనే అమరావతి విషయంలో చంద్రబాబు చేస్తుంది తప్పని చెబుతున్నారు. మీ ఛానెల్స్ లోనే అమరావతిలో ముంపునకు గురైన చోట నీటిని తోడుతున్న వైనాన్ని, తుప్పలు కొడుతున్న ప్రాంతాలను కూడా చూపిస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ మునిగిపోయే చోట కాకుండా మంచి ప్రాంతంలో రాజధాని కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నిస్తే శాపనార్థాలు పెడుతున్నారు.

ఏమన్నా అంటే అమరావతిలో ఆవకాయ్ కలుపుతూ ఈవెంట్ చేశారు. అది కూడా అమరావతిలో కాకుండా విజయవాడలో పెట్టారు. గతంలో వేలాది ఎకరాలు ఇచ్చిన రైతులకు న్యాయం చేయకుండా నిండా ముంచేసిన చంద్రబాబు మరలా వేలాది ఎకరాలు సేకరించడానికి సన్నద్ధం అవుతున్నారు. ఢిల్లీని మించిన రాజధాని కడతానని, హైదరాబాద్ నిర్మించిన కులీకుతుబ్ షా ని మరిపిస్తానని రోజూ ప్రకటనలు ఇస్తున్నారు.

### చట్ట వ్యతిరేక ఆన్ లైన్ గేమింగ్ తో సంపదసృష్టా...

ఈ సంపద సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లాటరీ తీసుకొస్తానని చెబుతున్నాడు. దానిమీద రూ.3వేల కోట్ల ఆదాయం వస్తుందంటున్నాడు. ఆన్ లైన్ గేమింగ్ ద్వారా మరో రూ.1400 కోట్ల ఆదాయం వస్తుందంటున్నాడు. అంటే ఆన్ లైన్ గేమింగ్ లు, ఆన్ లైన్ బెట్టింగులను ఈ సంపద సృష్టికర్త ఆదాయమార్గంగా చూస్తున్నాడు. చాలా చిత్రం ఏమిటంటే రూ.13100 కోట్ల ఆదాయన్ని సమకూర్చుకోబోతున్నామని చాలా గొప్పగా చంద్రబాబు అధికార్లతో చెప్పినట్లు రాశారు. ఆదనపు ఆదాయం కోసం కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామని.. ఏపీ లాటరీ, ఆన్ లైన్ గేమింగ్ వంటి మార్గాలపై 1 శాతం సెస్ లాంటి మార్గాల్లో వేలకోట్ల అదనపు ఆదాయం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఆర్థిక శాఖ కార్యదర్శి పియూష్ కుమార్ చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 2047-48 నాటికి జీఎస్ డీ పీ లో సేవారంగం వాటా 55.19 శాతం అని చెబుతున్నారు. ఇలాంటి సొల్లు మాటలతోనే పాలనా కాలం అంతా గడిపేయడం ఆయనకు అలవాటు. 2000లో 2020 అని చెప్పడం 2020 వస్తే 2040 అని చెప్పడం పరిపాటిగా మారింది. 2040లో 2090 అని చెప్పడం అలవాటు. కన్నతల్లికి అన్నం పెట్టని నీలాంటి వాడే పిన్నమ్మకి బంగారు గాజులు చేయిస్తానన్నట్టు ఉంది. ఎక్కడి రోడ్లు అక్కడే గుంతలుపడి ఉన్నాయి. పేదలు పండగకి బట్టలు కొనుక్కునే స్తోమత లేకుండా పోయింది. వైయస్.జగన్ హాయంలో పండగనాటికి ఒకటిరెండు పథకాల్లో డబ్బులు వవేస్త బట్టల మార్కెట్లు కళకళలాడుతూ ఉండేవి. ఇప్పుడు అది కూడా లేదు. ప్రజల కనీస అవసరాలు తీరని పరిస్థితులుంటే.. 2047 నాటికి సేవారంగం పెరుగుతుందని కడుపు మండిన ప్రజల మీద కామెడీ చేస్తున్నారు. ఎస్ జీ ఎస్ టీ పై 1 శాతం వేస్తే రూ.4700 కోట్లు, ఏపీ లాటరీ ద్వారా రూ.3000 కోట్లు, ఆన్ లైన్ గేమింగ్ పన్ను ద్వారా రూ.1400 కోట్లు అదనపు ఆదాయం చెబుతున్నారు. ఒకవైపు ఆన్ లైన్ గేమింగ్, ఆన్ లైన్ బెట్టింగ్ క్రైమ్, పాపం అని ఒకవైపు కేసులు పెడుతున్నారు. దానిమీద పన్నులు వేస్తానంటే.. అది న్యాయబద్ధం అని ఆమోదిస్తున్నారా? ఇదేనా సంపద సృష్టి ? ఎవరి కోసం ఇదంతా?

### మందు బాబులకు సంక్రాంతి కానుక- బాటిల్ కు రూ.10 బాదుడు.

గతంలో వైయస్.జగన్ హయాంలో లిక్కర్ ధరల మీద గగ్గోలు చేస్తూ... తాగుబోతుల కడుపుకొడుతున్నాడని పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చారు. మరి ఇప్పుడేమో సంక్రాంతి కానుక కింద మందుబాబులకి బాటిల్ మీద రూ.10 పెంచుతూ జీవో ఇచ్చారు. ఇది కాకుండా 1 శాతం రిటైలర్ కి అదనపు కమిషన్, బార్లకు సంబంధించి రిటైల్ టాక్స్ ఎత్తివేత పండగ కానుక కింది ఇచ్చారు. ఆ రోజు వైయస్.జగన్ మద్యం ధరలు పెరిగితే కొనలేక తాగడం తగ్గిస్తారని నిర్ణయం తీసుకుంటే అధి మీకు మహాపరాధం, మహా ఘోరం. ఇవాళ మీరు ధరలు పెరిగితే ఆదాయవనరుల సమీకరణ అని రాస్తున్నారు. వడ్డించేవాడు మనవాడైతే ఈ చిడతలకి కొరత ఉండదేమో. అప్పుడు పేకాడతే తప్పు.. ఇవాళ అది ఇండోర్ గేమ్ అయి కూర్చొంది. వైయస్.జగన్ హాయంలో క్లబ్బులన్నింటినీ ఉక్కుపాదం వేసి మూసివేస్తే... ఇవాల మీరు ఆదాయాల కోసం లాటరీలకు తెరతీశారు. మరోవైపు సీఎం చంద్రబాబు సరిగా పనిచేయని అధికారులు మీద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రాశారు. ఫలితాలు బాగా ఉంటే... అది క్రెడిట్ చంద్రబాబుకి.. బాగా పనిచేయకపోతే దాన్ని అధికారుల ఖాతాల్లో వేయడం అలవాటు.

మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 99 పైసలకే ఎకరా మీకు నచ్చినవాళ్లకు కట్టబెట్టుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే... మొత్తం భూమి 99 పైసలకే ఇస్తామని చెబుతున్నారు. మీరు యజమానులు కాదు.. కేవలం కస్టోడియన్స్ మాత్రమే అన్న విషయాన్ని గుర్తుంచుకొండి. మీకున్న బలంతో ఏం చేసినా పర్వాలేదన్న మైండ్ సెట్ తో ఉన్నారు. ఈ రాష్ట్రంలో ప్రశ్నించే ఒకే ఒక్క జగన్ ని ఎదుర్కొంటే ఏదైనా చేయవచ్చన్న ఆలోచనతో ఉన్నారు. అందుకే వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తల మీద కేసులు ఇష్టం వచ్చినట్లు కేసులు ఫైల్ చేస్తున్నారు.

### ఆర్వో ప్లాంట్ల తరహాలో లిక్కర్ తయారీ...

నిన్న మొన్నటివరకు కుటీర పరిశ్రమల్లా, గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల తరహాలో ఎవడికి వాడే మద్యం తయారీ యూనిట్లు పెట్టుకున్నారు. ఇప్పుడు లాటరీలు, ఆన్ లైన్ గేమింగ్, లాటరీలు అని చెబుతున్నాడు. గతంలో మా హాయంలో గంజాయి అక్కడక్కడా ఉంటే దాన్ని అరికట్టడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటే దానికి కూడా గగ్గోలు పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి ఎక్కడ లేదో చెప్పగలరా?

క్షేత్రస్థాయిలో పోలీసధికారులు పద్ధతిగా ఉండాల్సిన, నిజాయితీగా ఉండాల్సిన అధికారులు తప్పుగా ప్రజలను వేధించే విధంగా, అధికార పార్టీకి సేవ చేసే కార్యకర్తల్లా పనిచేస్తున్న ఉదంతాలు కనిపిస్తున్నాయి. ఇది మంచి పద్ధతి కాదు. ఈ విధంగా అధికార పార్టీకి కొమ్ముకాసే కార్యక్రమం చేస్తే మీకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పే కార్యక్రమం జరుగుతుంది. అదే సందర్భంగా వైయస్.జగన్ ప్రభుత్వ హాయంలో పనిచేసిన అధికారులకు ఇవాల్టికి పోస్టింగులు ఇవ్వలేదు. అటాచ్ మెంట్ల పేరుతో వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పనిచేయడం అధికారుల బాధ్యత. అలాంటి వారికి పోస్టింగులు ఇవ్వకుండా వైయస్సార్సీపీ పోలీస్ విభాగం అని, టీడీపీ పోలీస్ విభాగం అని కొత్త సాంప్రదాయాన్ని తీసుకొస్తున్నారు. ఇది చాలా మంది అధికార్లకు నష్టం కలిగిస్తుంది. 18 నెలలైంది కొత్త ఏడాదిలోనైనా ప్రజలను, వైయస్సార్సీపీ కార్యకర్తలను, అధికార్లను వేధించడం మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం.

ఇటీవల వీక్ మేగజైన్ లో లోకేష్ కవర్ పేజీ మీద వేశారు. రూ.20 లక్షల కోట్ల ఎంఓయూలు చేశారు.. వాస్తవంగా ఎంత పెట్టుబడులు వస్తాయో అప్పుడు చూద్దాం. నిజం నిలకడ మీద తెలుస్తుందని కురసాల కన్నబాబు స్పష్టం చేశారు. ఈ సంక్రాంతికి చంద్రబాబు తనకు తాను కానుకిచ్చుకున్నాడే తప్పు.. ప్రజలకేం కానుకులు లేవని తేల్చి చెప్పారు. తన మీద తాను కేసులెత్తేసుకున్న వైయస్సార్సీపీ న్యాయపోరాటం చేస్తుందని హెచ్చరించారు.

### అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానమిస్తూ...

బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కంటే ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలనుకోవడం మీ విజ్ఞత. ఆ రోజు ఎన్టీఆర్ గారు లక్ష్మీ పార్వతిగారిని పెళ్లి చేసుకుంటే మీరు ఆయన్ను పరిపాలన చేయనివ్వలేదు. ఆయన్ను వేధించారు. ఇప్పుడేమో ఒకవైపు రూ.1750 కోట్లతో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెడతామని చెబుతున్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడానికి డబ్బుల్లేవని చెబుతారు. ఉద్యోగుల డీఏ, పిల్లల ఫీజు రీయింబర్స్ మెంట్, రోడ్ల మీద గోతులు పూడ్చడానికి కూడా డబ్బుల్లేవు కానీ.. భారీ మొత్తంలో ఖర్చు చేసి విగ్రహం ఏర్పాటుకు సిద్ధమవుతున్నవారు. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా చేస్తున్నారు. మరోవైపు లాటరీలు, ఆన్ లైన్ గేమింగ్ లు పెట్టాలనుకోవడం ద్వారా ప్రభుత్వ మైండ్ సెట్ ఏంటో అర్థం అవుతుంది. ఎన్నికల్లో విపరీతంగా తప్పుడు ప్రచారం చేశారు.. వైయస్.జగన్ హాయంలో భూసర్వే తప్పు అయితే ఇవాళ చంద్రబాబు చేస్తున్నదేమిటి?

## చంద్రబాబు స్కిల్ కేసు మూసివేత రాజ్యాంగ విరుద్ధం



అనంతపురం: (లక్ష్యం న్యూస్) దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం చంద్రబాబు అధికారం అండతో సొంత కేసుల మూసివేత ప్రక్రియ కొనసాగిస్తున్నారని వైయస్ఆర్సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆక్షేపించారు. ఇప్పటికే ఫైబర్‌నెట్ కేసు, లిక్కర్ కేసు మూసివేయించుకున్న చంద్రబాబు, ఇప్పుడు అత్యంత హేయంగా స్కిల్ కేసు కూడా క్లోజ్ చేయించుకున్నారని ఆయన గుర్తు చేశారు. డొల్ల కంపెనీలకు రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులు మళ్లించి, అక్కణ్నుంచి వాటిని తన ఖాతాలో వేసుకున్న చంద్రబాబు, అన్ని ఆధారాలతో సహా దొరికి, జ్యుడీషియల్ రిమాండ్‌లో జైలుకి కూడా వెళ్లారని చెప్పారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు దోషిత్వంపై అన్ని ఆధారాలు ఉన్నాయని, ఆయనపై కేసులు పెట్టి జైలుకు పంపిన సీఐడీ.. ఇప్పుడు ఆ కేసులో ఆరోపణలు వాస్తవం కాదంటూ (మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్) తుది నివేదిక ఇవ్వడం, వెంటనే ఆ నివేదికను ఆమోదించి ఏసీబీ కోర్టు కేసు మూసివేయడం ఆశ్చర్యం కలిగిస్తోందని శైలజానాథ్ అన్నారు. ఇది చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని స్పష్టం చేశారు. నాడు తీవ్ర అనారోగ్య కారణాలు చూపి బెయిల్ పొందిన చంద్రబాబు, తిరిగి అధికారంలోకి రాగానే, తనపై నమోదైన కేసులను ఒక్కొక్కటిగా మూసి వేయించుకుంటున్నారని గుర్తు చేశారు.

స్కిల్ స్కామ్ కేసు మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ అని చెప్పిన సీఐడీ.. మరి అప్పుడు సేకరించిన ఆధారాలు, నాటి ఈడీ ఛార్జిషీట్ అన్నీ అబద్ధాలేనా? అని అనంతపురంలోని పార్టీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన శైలజానాథ్ ప్రశ్నించారు.

ప్రెస్ మీట్‌లో సాకే శైలజానాథ్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

చంద్రబాబు కేసుల మాఫీ రాజ్యాంగ విరుద్ధం:

సీఎం చంద్రబాబు తన స్వప్రయోజనాల కోసమే ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఎన్ని నేరాలు, దందాలు చేసినా తమ కార్యకర్తల్ని కాపాడుకుంటున్నారు. అనంతపురంలో వారానికో భూకుంభకోణం బయటపడుతోంది. ఎవరో ఒక ప్రజాప్రతినిధి బెదిరించారని చెప్తుంటారు. అధికారులు మాత్రం మౌనంగా ఉండిపోతుంటారు.

ఇదే క్రమంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు తన సొంత కేసుల్ని ఎత్తేసుకునే కార్యక్రమం మొదలుపెట్టారు. తనకు తానే కితాబిచ్చుకుంటున్నారు. ఇప్పటికే ఫైబర్‌నెట్ కేసు, లిక్కర్ కేసు మూసివేయించుకున్న చంద్రబాబు, తాజాగా స్కిల్ కేసు కూడా క్లోజ్ చేయించుకున్నారు. నిజానికి స్కిల్ కేసులో సీమెన్స్ కంపెనీ తమకు ఏ మాత్రం సంబంధం లేదని కూడా చెప్పింది. దీంతో చంద్రబాబు దోషిత్వం పూర్తి ఆధారాలతో సహా బయటపడింది, అయినా అలా వరసగా కేసులు మూసివేయించుకోవడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. అందుకే ఈ విషయంలో రాష్ట్ర గవర్నర్‌తో పాటు, హైకోర్టు కూడా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కేసుల ఎత్తివేతపై న్యాయపోరాటం కొనసాగిస్తాం:

చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్న సీఐడీ విభాగమే గతంలో అన్ని ఆధారాలు సేకరించి కేసు పెడితే.. ఈడీ కూడా కేసు పెడితే.. ఇవన్నీ కేసుల మాఫీకి అడ్డు రాలేదంటే ఈ వ్యవస్థల్ని ఎలా ధ్వంసం చేస్తున్నారో అర్దమవుతోంది. అధికారులపై ఒత్తిడి తెచ్చి, సాక్ష్యాలు మార్పించి నేరాల్ని మాఫీ చేయించుకుంటున్నారు. రాష్ట్రంలో ఇప్పుడు చంద్రబాబు ఓ చెడ్డ ఒరవడిని సృష్టిస్తున్నారు. మీ పార్టీ ఆఫీసు ఖాతాల్లో రూ.77 కోట్లు రాలేదా?. మీరు అంత కడిగిన ముత్యమైతే కోర్టుల్లో పోరాడి ఎందుకు గెలవలేకపోయారు? చివరికి ఈడీ కూడా బోగస్ ఇన్‌వాయిస్‌లు ఇచ్చారని కేసు పెట్టింది కదా? మరి ఆ రిపోర్ట్ కూడా మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ అంటారా?.

ఈ ధోరణి అస్సలు మంచిది కాదు. ఎవరూ ఎవర్నీ కాపాడలేరు. నిజానికి, సత్యానికి దూరంగా ఓ మనిషి కోసం అధికారులు సాగిస్తున్న హననం ఎంతో కాలం సాగదు. సత్యమే ఎప్పటికైనా గెలుస్తుంది. చంద్రబాబు కేసుల మాఫీపై వైఎస్సార్సీపీ న్యాయపోరాటం కొనసాగిస్తుంది.

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి:

ఓ ఎగ్జిబిషన్ నిర్వాహకుడిని రూ.10 లక్షలు ఇవ్వాలని బెదిరించిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అనుచరులు, గన్‌మెన్ చివరకు అతడిపై దాడి కూడా చేశారు. గత ఏడాదికి సంబంధించి రూ.10 లక్షలు, ఈ ఏడాదికి సంబంధించి మరో రూ.10 లక్షలు ఇవ్వాలని, లేని పక్షంలో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్‌ను, అతడి కుమారుణ్ని లేపేస్తామని హెచ్చరించారు. తనపై దాడికి సంబంధించి, ఎమ్మెల్యే అనుచరుడైన కోనంకి గంగారామ్‌కు ఫకృద్దీన్ చేస్తే, ఆయనా అంత కంటే ఎక్కువగా బెదిరించారు. లక్షల కప్పం కట్టాల్సిందే అని హుకుం జారీ చేశారు.

సాక్షాత్తూ ఎమ్మెల్యే ప్రమేయం లేకండా, ఆయనకు తెలియకుండా, తన అనుచరులు, చివరకు గన్‌మెన్ కూడా అలా వ్యవహరించే అవకాశం ఉండదు. అందుకే ఎగ్జిబిషన్ నిర్వాహకుడిపై దాడి, బెదిరింపు.. అన్నీ ఎమ్మెల్యే ఆదేశాలతోనే జరిగాయన్నది సుస్పష్టం. బాధితుడు స్వయంగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటే.. పోలీసులు వారు నిద్ర పోతున్నారా? లేక నిద్ర నటిస్తున్నారా?

ఈ స్థాయిలో ఒక ఎమ్మెల్యే, అతడి అనుచరులు అరాచకాలు చేస్తుంటే, పోలీసులు చూసీ చూడనట్లు ఉండడం క్షమార్హం కాదు. సొంత పార్టీకి చెందినా ఫకృద్దీన్‌ను ఎమ్మెల్యే, అతడి అనుచరులు వేధించడం చూస్తుంటే, ఇంత జరుగుతున్నా పోలీసులు అలక్ష్యం చూపుతున్నారంటే.. అసలు రాష్ట్రంలో ఒక చట్టం, రాజ్యాంగం, వ్యవస్థ ఉన్నదా? అన్న సందేహం కలుగుతోంది. ఇప్పటికైనా పోలీసులు స్పందించాలి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయాలి. జరిగిన దానికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని సాకే శైలజానాథ్ స్పష్టం చేశారు.

## భోగి సంబరాల్లో ప్రైవేట్ మెడికల్ కాలేజీల పీపీపీ జీఓల దగ్ధం



తాడేపల్లి :(లక్ష్యం న్యూస్)

ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు సంబంధించిన పీపీపీ జీఓలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాడేపల్లి కేంద్ర కార్యాలయం వద్ద భోగి సంబరాల సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీల పీపీపీ జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే కుట్రలో భాగంగానే ఈ వైయస్ఆర్సీపీ పీపీపీ జీఓలను తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ నిర్ణయంతో వైద్య విద్య సామాన్య ప్రజలకు అందని దూరంగా మారుతుందని, పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు.ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించే ప్రయత్నాలను వైయస్ఆర్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజల ఆరోగ్యం, వైద్య విద్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేశారు.

# నిరుపేద వృద్ధుని అంత్యక్రియలకు పదివేల రూపాయల

## ఆర్థిక సహాయం చేసిన సత్తెనపల్లి ఆర్యవైశ్యులు

**సత్తెనపల్లి,జనవరి 14 (లక్ష్యం న్యూస్)**

తమిళనాడు రాష్ట్రం నుంచి వలస వచ్చి సత్తెనపల్లిలో స్థిరపడిన నిరుపేద వృద్ధుని అంతిమ క్రియలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన సత్తెనపల్లి ఆర్యవైశ్యులు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో నివాసం ఉంటున్న ముత్తుస్వామి పిచ్చిరెడ్డి అనే తమిళనాడు నుంచి వలస వచ్చిన ఆయన వంట పనులకు వెళుతూ కుటంబజీవనం కొనసాగిస్తూ వున్నారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు. ఆయన తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మరణించారు. ఈయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసిన అదే ప్రాంతంలో స్థిర నివాసం ఉండే తెలుగుదేశం పార్టీ నాయకులు దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు ద్వారా ముత్తుస్వామి అంతిమ క్రియలుకు కూడ డబ్బులు లేవన్న విషయాన్ని తెలుసుకొన్న తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు తెలుకొన్న వెంటనే ఒక పోస్ట్ పెట్టిన గంట వ్యవదిలోనే పదివేల రూపాయలు దాతృత్వం కలిగిన దాతలు అందించగా దాతల్లో



అందుబాటులో ఉన్న కొందరిని తీసుకొని దివ్వెల శ్రీనివాసరావు అక్కడకు వెళ్లి బౌతిక కాయాన్ని సందర్శించి, అనంతరం ముత్తుస్వామి కుమార్తెలకు పదివేల రూపాయలు అందించి, ఇంకా ఏమైనా వస్తే మరలా అందిస్తాము అని హామీ ఇచ్చి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రామకోటేశ్వరావు, పెరుమాళ్ళ లక్ష్మి శివన్నారాయణ, కాపుగంటి రత్తయ్య, దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ... సకాలంలో పొరుగు వారి ఇబ్బంది గ్రహించి మాకు సమాచారం తెలిపిన బాల వెంకటేశ్వర్లుకు, ఆర్థిక సహాయం అందించిన కొల్లిపర నరసింహారావు, పోతుగంటి రామకోటేశ్వరావు, గర్రె వెంకట సత్యనారాయణ, కాపుగంటి రత్తయ్య, కొత్త వెంకట రత్నం, పెరుమాళ్ళ లక్ష్మి శివన్నారాయణ, అన్నం విజయ వెంకట కృష్ణ కుమార్, వై. మోహిని లక్ష్మి కుమారి, గుంటూరు వెంకట శివ వంశీ కృష్ణ,సురేష్ కుమార్ పాలపర్తిలకు ఆర్థిక సహాయం అందించినందుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. మృతుని నివాసం వద్ద ఉండే చుట్టూ పక్కల వాళ్ళు పండుగ రోజు మంచి పనిచేసి మానవత్వం చాటుకొన్నారు అని కొనియాడారు.

# యువతకు క్రీడలు శారీరక,మానసిక శక్తిని చేకూరిస్తాయి -రూరల్ ఎస్సై అమీనుద్దీన్.





☞ **సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప యూత్,హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్..**

**సత్తెనపల్లి రూరల్, జనవరి 14 (లక్ష్యం న్యూస్)**

సత్తెనపల్లి రూరల్ వెన్నాదేవి గ్రామము వావిలాల నగర్ నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని యువతకు అయ్యప్ప యూత్(వెన్నాదేవి), హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ అమీనుద్దీన్ హాజరై మాట్లాడుతూ.. యువతకు క్రీడలు శారీరక,మానసిక శక్తిని చేకూరిస్తాయని, సంక్రాంతి పండుగలో ఆటలు ఒక భాగమని అయ్యప్ప యూత్ హెల్ప్ ఫౌండేషన్ వారు వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ.. యువత దేశ సంపదని, వారిని ప్రోత్సహించడంలో హెల్ప్ ఫౌండేషన్, అయ్యప్ప యూత్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో 5 టీములు పాల్గొనగా ఫ్రెండ్స్ టీము వారు మొదటి విజేతగా నిలవగా,రెండవ బహుమతిని వావిలాల శాతవాహన టీం వారు బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప యూత్ సభ్యులు సెల్వ కుమార్, కన్నదాసన్ , రాజ్ కిరణ్, ప్రసన్నకుమార్, అజయ్ హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సోమశేఖర్ ,సురేష్ కుమార్, గుడిపూడి జడ్పీ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, పెద్దమక్కన వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, గ్రామంలోని యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భోగి మంటలు







**ఆముదాలవలస ,జనవరి 14, (లక్ష్యం న్యూస్)**

సంక్రాంతి సందర్భంగా ముందు భోగి మంటలను ప్రారంభించారు. బుధవారం ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో భోగి సందర్భంగా భోగి మంటలను యువత కేరింతలతో భోగి మంటలను వేసి భోగి పళ్ళను పోశారు .మకర సంక్రాంతి సందర్భంగా భోగి మంటలను గ్రామీణ పట్టణ తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనంద సంతోషాల మధ్య భోగి పండుగ నిర్వహించారు. భోగి పిడకలను మంటలలో వేసి భోగి సందడి చేశారు. పండుగ కు మొదటిగా చెప్పుకునే భోగికి విశిష్టత ఉంది. భోగి పండుగను అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు.

# ముగ్గుల పోటీ విజేతలు



**తాడికొండ,జనవరి14(లక్ష్యం న్యూస్)**

మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ ఈవెంట్స్ అధినేతలు ఎస్ ఎస్ డాటర్స్ సుగుణ శర్మ సహకారంతో జరుగుతున్న సంక్రాంతి లక్ష్మి సాంప్రదాయ ఉత్సవాల్లో మొదటి రోజు బుధవారం జరిగిన ముగ్గుల పోటీలో హైదరాబాద్ కు చెందిన శోభా రాణి ప్రథమ బహుమతిని, తాడికొండకు చెందిన శ్రీమతి కోమలా దేవి ద్వితీయ బహుమతిని,తాడికొండకు చెందిన శ్రీమతి సుమతి తృతీయ బహుమతిని గెలుపొందారు.వీరికి భవాని పీఠం,ఎస్.ఎస్ ఈవెంట్స్ తరపున ఎస్.ఎస్ డాటర్స్ సుగుణ శర్మ,శ్రీమతి మల్లిక కిషోర్,సుభాషిణి దినేష్,శ్రీమతి శర్వాణి బాలాజీ శర్మలు బహుమతులు ప్రధానం చేశారు.

# రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ పూర్తి చేయాల్సిందే



నెల్లూరు:(లక్ష్యం న్యూస్)

రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంజీవని లాంటి రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో తిరిగి ప్రారంభించాల్సిందేనని, ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా రేవంత్ రెడ్డితో చేసుకున్న రహస్య ఒప్పందాన్ని సీఎం చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందేనని నెల్లూరు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ లిఫ్టును ఆపడంపై నెల్లూరు జిల్లాలో ఇప్పటికే చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అందుకే సోమశిల కండలేరు విజిట్కి టీడీపీ పిలుపునిచ్చినా వారి వెంట వెళ్లడానికి రైతులు నిరాకరించారని చెప్పారు. చంద్రబాబు తక్షణం రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించకపోతే సాగునీటి రంగ నిపుణులు, రైతులతో కలిసి వైయస్ఆర్సీపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే ఏ ప్రయత్నాన్ని వైయస్ఆర్సీపీచూస్తూ ఊరుకోదని చెప్పారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే..

### రైతుల కన్నీటిని తుడవడానికే రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్

చంద్రబాబు సీఎం అయ్యాక తీవ్రంగా నష్టపోతున్నామని రాష్ట్రంలో ఒక పక్క రైతులు కన్నీరుమున్నీరవుతుంటే ఇంకోపక్క పుండు మీద కారం చల్లినట్టుగా సీఎం చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్రెడ్డితో రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేశాడు. దీనివల్ల రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తీవ్ర నష్టం జరుగుతున్నా పట్టించుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేస్తూ చంద్రబాబు రాయలసీమ ప్రజల దృష్టిలో చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి వ్యవసాయం చేస్తున్న రైతులకు చివరి మూడు తడులకు నీరు లేక పంటలు నష్టపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా రాయలసీమ లిఫ్ట్ ద్వారా నీరు తెచ్చుకోగలిగితే రైతులకు ఎలాంటి నష్టం జరగదని మాజీ సీఎం వైయస్ జగన్ భావించి, ప్రాజెక్టును వాయువేగంతో ముందుకు తీసుకెళ్లారు. కానీ రైతు ఆవేదనను పట్టించుకోకుండా సంజీవని లాంటి ప్రాజెక్టును రేవంత్ రెడ్డితో కుమ్మక్కై చంద్రబాబు ఆపేశాడు. శ్రీశైలం జలాశయం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీకి 130 టీఎంసీలు కేటాయిస్తే 20 ఏళ్లలో మూడు నాలుగు సార్లు తప్ప నీటిని పూర్తిగా వినియోగించుకోలేకపోయాం. కేటాయించిన జలాలను కూడా వాడుకోలేని దుస్థితిలో ఉన్నామని కలత చెంది రాయలసీమ రైతుల కన్నీటిని తుడవడానికే మాజీ సీఎం వైయస్ జగన్ రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించారు.

చంద్రబాబుతో నేను క్లోజ్డ్ డోర్ మీటింగ్లో మాట్లాడి రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేయించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి చెప్పిన మాటలను చంద్రబాబు ఇంతవరకు ఖండించలేదు. దానికి సమాధానం చెప్పమని డిమాండ్ చేస్తుంటే దానికి తప్ప ఏవేమో మాట్లాడి ఈ అంశం నుంచి ప్రజలను డైవర్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ చూస్తుంది. పైగా 20 టీఎంసీల గురించి అంత రాద్ధాంతం దేనికంటూ చంద్రబాబు మాట్లాడిన మాటలు చూస్తే రేవంత్ రెడ్డి చెప్పిందే నిజమని ఎవరైనా అనుకుంటారు.

### చంద్రబాబు నెల్లూరుకి ఏం చేశారో చెప్పాలి

సాగునీటికి తాగునీటికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే దాన్ని పట్టించుకోకుండా సీఎం చంద్రబాబు కేసులకు భయపడి తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రయోజనాలు కాపాడటానికి రాయలసీమ లిఫ్టును ఆపేశాడని మేం నిరసన తెలియజేస్తే ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది. మేము

సోమశిల ప్రాజెక్టు విజిట్కు వెళ్లకుండా అడ్డుకున్నారు. కండలేరు జలాశయం వద్ద నాలుగు గంటలపాటు నిలబెట్టారు. మేమంతా ప్రాజెక్టు విజిట్కి బయల్దేరితే వాటిని పూర్తి చేసిన ఘనత మాదే అన్నట్టు తెలుగుదేశం నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుటు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు సోమశిల సామర్థ్యం ఎంతో, వైయస్సార్ సీఎం అయ్యాక ఎంతకు పెరిగిందో లెక్కలు తీస్తే నిజాలు తెలుస్తాయి. చంద్రబాబు సీఎంగా ఉండగా ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా 60 టీఎంసీలు నీరు నిల్వ చేయలేకపోయాడు. వైయస్ఆర్ దాన్ని 130 టీఎంసీలకు పెంచి రైతుల పాలిట దేవుడయ్యాడు. సోమశిల - కండలేరు ఫ్లడ్ఫ్లో కెనాల్కి వైయస్ఆర్సీపీ హయాంలో రూ. 120 కోట్ల పని జరిగింది. కెనాల్ సామర్థ్యాన్ని 12 వేల క్యూసెక్కుల నుంచి 24 వేల క్యూసెక్కులకు పెంచారు. నిప్పుల వాగు సామర్థ్యాన్ని కూడా వైయస్ఆర్సీపీ హయాంలోనే 10 వేల క్యూసెక్కుల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచారు. సంగం నెల్లూరు బ్యారేజీకి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్రెడ్డి ప్రారంభిస్తే ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పూర్తి చేయలేదు. కానీ వైయస్ జగన్ సీఎం అయ్యాక కోవిడ్ను సైతం లెక్కచేయకుండా శరవేగంగా పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిన్నరలో సోమశిలలో తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు. జీకేయన్ కెనాల్ లో రూ. 60 కోట్ల పనులు తప్ప నెల్లూరు జిల్లాకు ఏ పనిచేయలేదు. వైయస్ఆర్సీపీ సోమశిల ప్రాజెక్టు విజిట్కి వెళ్లబోతే 10 మందికి మించి పర్మిషన్ ఇవ్వలేదు. సైక్లోన్ హెచ్చరికల పేరుతో మమ్మల్ని అడ్డుకున్నారు. కానీ టీడీపీని మాత్రం అపరిమితంగా అనుమతించినా వారి వెంట రావడానికి రైతులు నిరాకరించారు. టీడీపీ నాయకుల వెంట రైతులు రావడానికి కూడా నిరాకరించారంటే జిల్లాలో రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపేయడం పట్ల ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టంగా తెలిసిపోతుంది.

### చంద్రబాబు సీఎంగా ఉండగా తెలంగాణలో అక్రమ ప్రాజెక్టులు

చంద్రబాబు సీఎం అయ్యాకనే సాగు, సాగునీటికి సంబంధించి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు ప్రారంభించింది. కొన్ని పూర్తి చేసింది. కొన్ని ఇప్పటికీ నిర్మాణం జరుగుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీలు తరలించుకుంటోంది. 777 అడుగుల నీటి మట్టం నుంచే పాలమూరు- రంగారెడ్డి ద్వారా రోజుకు 2 టీఎంసీలు, 825 అడుగుల నుంచి ఎస్ఎల్బీసీ ద్వారా 4 టీఎంసీలు తరలిస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి రాకముందే జూరాల, నెట్టెంపాడు, కోయలసాగర్, బీమ లిఫ్టు ద్వారా 1 టీఎంసీని తరలిస్తున్నారు. 777 అడుగుల నీటి మట్టం నుంచి జలవిద్యుత్కేంద్రానికి నీటిని తరలిస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే కల్వకుర్తి లిఫ్టు సామర్థ్యాన్ని 25 టీఎంసీల నుంచి 50 టీఎంసీలకు పెంచారు. కానీ చంద్రబాబు నోరు మెదపలేదు. తెలంగాణలో జరుగుతున్న అక్రమ ప్రాజెక్టులను తక్షణం ఆపాలని నాడు ప్రతిపక్ష నేతగా 2015లో వైయస్ జగన్ గారు కర్నూలులో జలదీక్ష చేపట్టారు. చంద్రబాబు ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు, అరెస్టులకు భయపడి రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టాడు. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా విజయవాడకి పారిపోయి వచ్చాడు. వైయస్ జగన్ గారు సీఎం అయ్యాక శ్రీశైలం ఎడమకాలువ ఆపరేషన్స్, పవర్ హౌస్, పవర్ జనరేషన్ ప్లాంట్, రైట్ బ్యాంక్ ఆపరేషన్స్ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్వాధీనం చేసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడుకోగలిగాం. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో నిర్మాణం జరుగుతున్న అక్రమ ప్రాజెక్టులపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ను ఆశ్రయిస్తే తెలంగాణ ప్రభుత్వానికి రూ. 960 కోట్ల పెనాల్టీ కూడా వేసింది. పోతిరెడ్డిపాడు హెడ్రెగ్యులేటర్ ద్వారా గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలంటే 880 అడుగులకు చేరితే తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు.

### వైయస్ జగన్ కి మంచి పేరొస్తుందని భయం

ఇలాంటి పరిస్థితుల్లో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీలు నీటిని తరలించేలా రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి సీఎంగా వైయస్ జగన్ గారు శ్రీకారం చుట్టారు. వైయస్ జగన్ కి మంచి పేరొస్తుందనే భయంతో అలాంటి ప్రాజెక్టును కూడా అడ్డుకునేలా చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడు. పర్యావరణ అనుమతులు లేవనే సాకు చూపించి ప్రాజెక్టును పక్కనపెట్టేశాడు. ఈఏసీ వద్ద వాదనలు వినిపించడానికి మూడుసార్లు అవకాశం వచ్చినా చంద్రబాబు మౌనంగా ఉండిపోయాడు. రేవంత్రెడ్డి ప్రయోజనాలను కాపాడటానికి ప్రాజెక్టును నిర్వీర్యం చేశాడు. లక్షల మంది రైతుల ప్రయోజనాలను రేవంత్రెడ్డి ముంగిట తాకట్టుపెట్టాడు. ఇది చాలదన్నట్టు రాయలసీమ లిఫ్టు అనేదే వృథా అన్నట్టు మాట్లాడుతున్నాడు. కూటమి ప్రభుత్వం చెబుతున్నట్టు రాయలసీమ లిఫ్టు వృథా అయినట్టయితే రేవంత్రెడ్డి అంతలా ఎందుకు కోరేవాడో చంద్రబాబు, మంత్రులు సమాధానం చెప్పాలి. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపడం వల్ల జరిగే నష్టంపై మేథావులు, సాగునీటి రంగ నిపుణులతో కలిసి ప్రజల్లో అవగాహన కల్పిస్తాం. ప్రాజెక్టును ప్రారంభించేలా రైతులతో కలిసి వైయస్ఆర్సీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది. అప్పటివరకు పోరాటం ఆపే ప్రసక్తే ఉండదు.

# ఆర్థిక సహాయం అందించిన

## తెలుగుదేశం పార్టీ నాయకులు



**చెరుకుపల్లి జనవరి 14(లక్ష్యం న్యూస్):-**
చెరుకుపల్లి మండలం గూడవల్లి గౌడ పాలెం లో రాయన ఏడుకొండల గారి అమ్మగారు చిలకమ్మ గారు అనే వ్యక్తి నిన్న సాయంత్రం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ మరియు అనగాని శివ ప్రసాద్ తాతా ఏడుకొండలు గారు ఆదేశానుసారం మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు కి 10,000 రూపాయలు యంగ్ డైనమిక్ లీడర్ కొనకళ్ళ రవి కిరణ్ గౌడ్ తన సొంతగా 5000 ఆర్థిక సహాయం అందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ డీసీ చైర్మన్ ఎం ఆర్ కె వీరంకి వెంకట శివ రేపల్లె మార్కెట్ వ్యవసాయ యార్డ్ డైరెక్టర్ వీరంకి సాంబశివరావు గూడవల్లి ఉప సర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు రాయన కృష్ణారావు వీరంకి బుల్లయ్య చెరుకుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గూడవల్లి గౌడ సంఘ పెద్దలు.ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# ఘంటసాలలో ప్రారంభమైన

# రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి పశు ప్రదర్శన పోటీలు



**- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు**
**- పోటీలను ప్రారంభించనున్న ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే, గొర్రెపాటి రంగనాధ్ బాబు**
**- గెలుపొందిన ఎడ్ల జతలకు భారీ బహుమతులు**

**ఘంటసాల జనవరి 14 లక్ష్యం న్యూస్**
ఘంటసాల గ్రామంలో బుధవారం నుంచి రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండలాగుడు పశు ప్రదర్శన పోటీలు ప్రారంభం ఎన్ఆర్ఐ డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలను మహాత్మాగాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీలను ఉదయం 10.30 నిముషాలకు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాధబాబులు ప్రారంభించారు బండి పరాత్పరరావు, దోనేపూడి రవిశంకర్, కాకుమాని రంగారావు, గొర్రెపాటి శ్రీనివాసరావు, గొర్రెపాటి జనార్ధనరావు, గొర్రె పాటి వెంకట నరసింహారావులు పాల్గొన్నారు
14వ తేదీన ఆరుపళ్ల విభాగంలోనూ, 15వ తేదీ న్యూ కేటగిరి విభాగంలోనూ, 16వ తేదీ రెండు పళ్ల విభాగంలోనూ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

### గెలిస్తే భారీ బహుమతులు

ఆరుపళ్ల విభాగంలో మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ. 40 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.15 వేలు ఆరవ బహుమతి రూ.10 వేలు ఇవ్వనుండగా, న్యూ కేటగిరిలో మొదటి బహుమతి రూ.60 వేలు, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ. 40 వేలు, నాల్గవ బహుమతి రూ.30 వేలు, ఐదవ బహుమతి రూ.20 వేలు, ఆరవ బహుమతి రూ.15 వేలు, ఏడవ బహుమతి రూ.10 వేలు, రెండు పళ్ల విభాగంలో మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.15 వేలు. నాల్గవ బహుమతి పది వేలు, ఐదవ బహుమతి రూ.8 వేలు. అరవ బహుమతి రూ.5 వేల నగదు బహుమతులు, మెమోంటోలు అందించనున్నట్లు తెలిపారు.
ఈ పోటీలతోపాటు బుధవారం ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశు ప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహించారు వీక్షకులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకమైన గ్యాలరీని ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి గ్రామానికి విచ్చేసే అతిధులు జూద క్రీడల వైపు వెళ్లకుండా సాంప్రదాయ ఒంగోలు జాతి పశు ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## భోగిమంటల్లో లేబర్‌కోడ్ జీవో ప్రతులు



బోగి మంటల్లో తగలబెడుతున్న సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు మాచర్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు, మున్సిపల్ పారిశుధ్య సంఘం నాయకులు కోడ్ జీవో ప్రతులను భోగి మండల్లో వేసి నిరసన తెలియజేశారు. బండ్ల మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఎన్నో పోరాటాలు, బలిదానాల వలన తెచ్చుకొన్ని కార్మిక చట్టాలను ప్రభుత్వం నీరుకార్చి కొత్త చట్టాలను తీసుకొచ్చిందని, వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు బండ్ల మహేష్, సురేష్, వెంకటరత్నం, బత్తుల మహేష్, వేముల వెంకట్రావ్, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు రమణ, అనుసూయ, భూలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అన్నవరం సత్యదేవుని సన్నిధిలో సంక్రాంతి సంబరాలు










**అన్నవరం లక్ష్యం ప్రతినిధి...**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను తోపోవనం స్వామీజీ చేతుల మీదుగా భోగి మంటలు వెలిగించడంతో ప్రారంభించిన ఆలయ కార్యనిర్వాహణాధికారి త్రినాధరావు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను వివిధ రకములైన సుగంధ భరిత పుష్పములతో అలంకరించి వార్షిక కళ్యాణ వేదికపై ఆసీనులు కావించి విశేష పూజలు నిర్వహించి అనంతరం తపోవనం స్వామీజీ చేతుల మీదుగా భోగి మంటలను వెలిగించారు. ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా వార్షిక కళ్యాణ వేదిక ప్రాకారం వద్ద కట్టెల పొయ్యి, చెరుకు గడలు, గంగాళం, పూరిగుడుసులు, ధాన్యపురాశి,రేగి పళ్ళు, తాడిచెట్టు, ఈత చెట్టు, కోడిపుంజులు, బొమ్మల కొలువులు, స్వీటెస్టాల్స్ పల్లెటూరు వాతావరణం ఏర్పరిచి భక్తులకు ఆనందపరిచారు.ఈ కార్యక్రమాలలో ఆలయ



కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు దంపతులు, ఆలయ ఏఈవోలు దామెర కృష్ణారావు అనకాపల్లి ప్రసాద్ ఎల్ శ్రీనివాస్ మరియు పర్యవేక్షణ అధికారులు ఇతర ఉన్నత సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# అమెరిత ప్రీమియం హైట్స్ అపార్ట్మెంట్ నందు సంక్రాంతి ముగ్గుల పోటీలు

## భోగి మంటలేసిన అపార్ట్మెంట్ వాసులు







**అవనిగడ్డ జనవరి 14 లక్ష్యం న్యూస్**
అవనిగడ్డ అమెరి త ప్రీమియం హైట్స్ అపార్ట్మెంట్ నందు బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను అపార్ట్మెంట్ వాసులు నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభను కనబరిచారు విజేతలుగా మిగిలిన వారికి భారతీయ జీవిత బీమా సంస్థ దక్షిణ మండల నేషనల్ అడ్మినేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ కార్యదర్శి అద్దంకి సాంబశివరావు బహుమతులను అందించారు అలాగే తెల్లవారుజామున భోగిమంటలను అత్యంత వైభవంగా నిర్వహించారు

# కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్

**- యడ్లపాడు మండలం బిజెపి అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ,**
**- ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు**

**యడ్లపాడు,జనవరి - 14 (లక్ష్యం న్యూస్)**
భరతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ యోజన 3.0 మన దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆడబిడ్డలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యడ్లపాడు మండలానికి ఏడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వీణ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం మండలంలోని జగ్గాపురం,జాలాది, యడ్లపాడు గ్రామాలకు పంపిణీ చేయడం జరిగింది. యడ్లపాడు లో పల్లపు అనిత, పల్లపు సునీత, బత్తుల పార్వతి ముగ్గురు మహిళలు ఈ పథకంలో అర్హులు కాగా వారికి ఇంటి వద్దకే గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది సదరు మహిళలు ఈ పథకం ద్వారా మాకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చినటువంటి నరేంద్ర



మోడీకి రాష్ట్రంలో గల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ యడ్లపాడు మండల అధ్యక్షులు తులాబంధుల సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర రాజు, మండల ఉపాధ్యక్షులు ఐలవరపు రామారావు, మాజీ మండల అధ్యక్షులు పోపూరి సుబ్బారావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు నక్క వెంకట దుర్గ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు, యువ మోర్చా మండల అధ్యక్షులు మల్లా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల లో సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న కనపర్తి, బొబ్బా



- తెలుగువారి సంస్కృతి కి ప్రతిరూపం సంక్రాంతి పండుగ...కనపర్తి
- సాంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత ...బొబ్బా గోవర్ధన్

**ఘంటసాల జనవరి 14 లక్ష్యం న్యూస్**

సంక్రాంతి సందర్భంగా ఘంటసాలలో గొర్రెపాటి నవనీతకృష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శ్రీ కనపర్తి శ్రీనివాసరావు గారు మరియు పార్టీ నాయకులు శ్రీ బొబ్బా గోవర్ధన్ గార్లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య గారితో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి పండగ సంబరాలలో నిర్వహించే ముగ్గుల పోటీలు,ఎడ్ల బండ లాగుడు పోటీలు ఇంకా అనేక రకాల సాంప్రదాయమైన ఉత్సవాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు



అద్దంపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రెపాటి నవనీతకృష్ణ మెమోరియల్ యాజమాన్యం వారు, తుమ్మల చౌదరి బాబు గారు, ఐనంపూడి భాను గారు, బండి పరాత్పరరావు గారు, వేమూరి రాజేంద్రప్రసాద్ గారు, దోనెపూడి రవిశంకర్ గారు, కన్నెగంటి లక్ష్మీనారాయణ గారు, సూరపనేని రాధాకృష్ణ గారు, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు,సంబరాలను తిలకించేందుకు వివిధ గ్రామాలనుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు చీరెలు పంపిణీ



చీరెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**

సంక్రాంతి పండగ పురస్కరించుకొని దాతల సహకారముతో వీరనారి చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్యం పాండురంగారావు ఆధ్వర్యంలో పేదలకు చీరెలు పంపిణీ చేశారు. పట్టణంలోని ఐలమ్మ విగ్రహం వద్ద బుధవారం ముఖ్య అతిథి ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సిద్దు నాయక్ చేతుల మీదుగా దాతలు ఇచ్చిన 100 చీరెలను పేద మహిళలకు పంపిణీ అందించారు. ఈ సందర్భముగా మన్నెం పాండురంగారావు మాట్లాడుతూ చీరలు దాతలు అయిన సీఐ చిట్యాల సింగయ్య, జలగం శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, చిలకల ప్రీతం కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ముందుగా ఐలమ్మ విగ్రహానికి చిలకల రంగయ్య సత్యవతి పూలమాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు కేలం శ్రీనివాసరావు, ఆవుల ఉదయ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషాలి,మోర భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు మన సంస్కృతి,
## సంప్రదాయాలకు ప్రతీక

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**

ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, తరతరాలుగా ఈ కళ కొనసాగుతోందని టిడిపి సీనియర్ నాయకుడు యెనుముల కేశవరెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం మాచర్ల పట్టణం వినాయకుడి గుట్ట చెంచుకాలనీలో సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహించారు. ముగ్గులు వేసేందుకు మహిళలు పోటీపడ్డారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ పెద్దలను చూసి పిల్లలు కూడా ముగ్గులు వేయడం నేర్చుకుంటూ వస్తున్నారని, అందరు కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవసంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. సంక్రాంతి కళను ఉట్టిపడేలా వివిధ డిజైన్లలో వేసిన ముగ్గులు అందరినీ అలరించాయి. ఉత్తమమైన ముగ్గులను ఎంపిక చేసిన అనంతరం విజేతలకు కేశవరెడ్డి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందించారు.

# అన్న నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమం



**చిలకలూరిపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత అన్న నందమూరి తారక రామారావు గారి వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల జనవరి 18వ తేదీ నుంచి జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 23న యువనేత నారా లోకేష్ గారి జన్మదినం వరకు ఘనంగా నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు.

చిలకలూరిపేట పట్టణంలోని గోల్కొండ గార్డెన్ నందు జనవరి 18 నుంచి జనవరి 23 వరకు ఈ జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఒంగోలు జాతి ఎడ్ల జట్లు ఈ పోటీలలో పాల్గొననున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు, గౌరవ శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు పేర్ని వీరనారాయణ గారు, తేళ్ల సుబ్బారావు గారు, తేలప్రోలు వీరయ్య చౌదరి మరియు యాలం సాంబశివరావు గారు, గారు తెలిపారు. వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించి ప్రతి కేటగిరీలో 9 బహుమతులు అందించనున్నట్లు వివరించారు.



రైతుల సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా గారు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గారు, సీనియర్ నాయకులు, బత్తినేని శ్రీనివాసరావు గారు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్ గారు, మద్దుమాల రవి గారు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ గారు, బండారుపల్లి సత్యనారాయణ గారు, కామినేని సాయి బాబా గారు, గుర్రం నాగ పూర్ణ చంద్రరావు గారు, మద్దూరి వీరారెడ్డి గారు, అంబటి సోంబాబు గారు, దగ్గుమల్లి సాంబశివరావు గారు, అచ్చుకోల విజయభాస్కర్ రావు గారు, మూరుకొండ మల్లి బాబు గారు, వల్లేటి హిమంతురావు గారు, బేరింగ్ మౌలాలి గారు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు గారు, ఇనగంటి జగదీష్ గారు, కొండా వీరయ్య గారు, కొత్త కోటేశ్వరరావు గారు, షేక్ మస్తాన్ వలి గారు, అవ్వరు లక్ష్మణ్ గారు, నందం చంద్రశేఖర్ గారు, గట్టుపల్లి మాణిక్యారావు గారు, చిన్న నాయక్ గారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో సెగలు రేపిన 'ప్రజా వ్యతిరేక' భోగి

**లేబర్ కోడ్లు, విత్తన బిల్లు రద్దుకు డిమాండ్**

**కేంద్ర ప్రభుత్వం అక్రమ జీఓ లను ఉపసంహరించుకోవాలి**



**నరసరావుపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమ జిఓ లను ఉపసంహరించుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డు లోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణం వద్ద వేసిన భోగి మంటలలో అక్రమ జిఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విత్తన తయారీ హక్కును ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం తీసుకొచ్చిన విత్తన బిల్లును, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ తెచ్చిన జీఓలను, దేశంలో కోట్ల మంది పేదలకు ఉపాధి కల్పించే 2005 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పేద ప్రజల ఉపాధిని హరించేందుకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2025 ఉపాధి హామీ పథక జీఓ లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెబుతూనే ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట విద్యుత్ భారాలు ప్రజలపై మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం అప్పుల ఊబిలో చిక్కుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 100 రోజుల పని దినాలు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తుంటే పథకం అమలుకు బడ్జెట్ లో నిధులు కుదించడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ జిఓ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలరావు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కోశాధికారి డి.శివ కుమారి, సిఐటియు నాయకులు షేక్.సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, మహిళా సంఘం నాయకురాలు కుమారి, జన విజ్ఞాన వేదిక నాయకులు డి సుభాష్ చంద్రబోస్, కౌలు రైతు సంఘం నాయకులు కామినేని రామారావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్. మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి పెన్షనర్లు కృతజ్ఞతలు..

**ఆముదాలవలస ,జనవరి 14,(లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆముదాలవలస రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్ల సంఘం కృతజ్ఞతలు తెలిపారు. 2018 జూలై నెల నుంచి 2020 డిసెంబర్ నెల 31 వరకు మొత్తం 30 నెలల డిఆర్, ఏరియర్స్ పెన్షనర్ల ఎకౌంట్లో జమ అయినట్లు బుధవారం పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రావాల్సిన డి ఎ, ఎరియర్స్ అప్పటి ప్రభుత్వం విడుదల చేయలేదని అన్నారు. కానీ అధికారం చేపట్టిన తర్వాత కూటమి ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కారం పై దృష్టి సారించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా రావాల్సిన పెన్షనర్ల బకాయిలు చెల్లించడంతో రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు లక్షల పైగా అన్ని డిపార్ట్మెంట్లలో రిటైర్డ్ ఉద్యోగులకు ఈ లబ్ధి చేకూరిందని అన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
గురువారం ,15-1-2026

# మన సంక్రాంతి.

**ఆముదాలవలస, జనవరి 14, (లక్ష్యం న్యూస్)**

రైతు ఇంటి ముందు
కాంతుల భోగి మంట
ఆరుగాలం కాలిన అలసట
వేడిగా ఊపిరి తీసుకున్న క్షణం.
పాత కష్టాలకు
మంట పెట్టిన రైతు
నిన్నటి ఆకలిని బూడిద చేసి
రేపటి ఆశకు
మొలక వేశాడు.
భోగి మంట–
రైతు పునరుజ్జీవన
సంస్కృతి చిహ్నం.
సూరీడు–
రైతు ఇంటివైపు
మొకర(ముఖం) తిప్పిన
రోజు
అదే ఆనందాల సంక్రాంతి.
పొలం నుంచి కల్లం వరకూ
ప్రయాణం ముగిసిన క్షణం.
కంచంలో బువ్వ–
రైతు ఘర్మజలానికి
తుది రూపం.
కొత్త బట్టలు
శ్రమ సంస్కృతికి తొడిగిన
గౌరవపు కవచాలు.
కనుమ–
ఎద్దుల పండగ కాదు
పనీ భాగస్వామ్యానికి
కృతజ్ఞతా పర్వం.
నిన్న పొలం దున్నిన మట్టి
కాళ్లకునేడు పూటీ
పరిమళాల అలంకారం.
ఎద్దుల మెడల్లో గంటలు–
రైతు గుండెల్లో
గెలుపు మోతలు.
మనిషి– ప్రకృతి
మాట్లాడుకున్న ప్రత్యేక
దినం.
ఆటలు, పాటలు
శ్రమకు దక్కిన
విరామ స్వరాలు.
మూడు రోజుల పెద్ద పండగ
మూల విరాట్ – మన రైతన్న.
భోగి – అలసటకు వీడ్కోలు!
సంక్రాంతి – శ్రమకు
సంబరాలు!!
కనుమ – సహజత్వానికి
కృతజ్ఞత!!!
ఇదే తెలుగు సంక్రాంతి.


# రొట్టవలసలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ..




**ఆముదాలవలస, జనవరి 14, (లక్ష్యం న్యూస్)**
రొట్టవలస లో 2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలియక సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగింది. బుధవారం ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. పూర్వపు ఉపాధ్యాయుడు ప్రస్తుత విజిలెన్స్ ఎస్పీ . జల్లేపల్లి రామ్మోహన్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు.. తాడేల రాజారావు ,మావుదూరి అన్నాజీ రావు. రెడ్డి వెంకటరమణ మూడెడ్ల అమ్మి నాయుడు. దన్నానఈశ్వరరావు. విశ్రాంత ఉపాధ్యాయులు. సంఘ సేవకులు తొత్తడి వైకుంఠ రావు మాస్టారు స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఎం. రమణ,ఎక్స్ ఎంపీటీసీ సభ్యులు తాడేల రమణ , పూర్వ విద్యార్థులు ఎం వెంకట్రావు, శ్రీనివాసరావు రమేష్ బాబు ,సతీష్ బాబు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 లో 10వ తరగతి బ్యాచ్ class Bach వాళ్లు ఆత్మీయ కలియక భోగి నాడు



ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట్రావు , ఆ బ్యాచ్ లో సతీష్, రమేష్, తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఆరోజు ల లో గురువులు చదువులు



ఒకరికి ఒకరు నెమరు వేసుకొని ఆనందించారు. కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా సంక్రాంతి వేడుకలు






**తాడికొండ,జనవరి14 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో భవాని పీఠ ప్రధాన కార్యాలయం గురు పీఠం నందు సంక్రాంతి లక్ష్మి సాంప్రదాయ ఉత్సవాలు ఎస్.ఎస్ ఈవెంట్స్ అధినేతలు ఎస్.ఎస్ డాటర్స్ (సుగుణ శర్మ) సహకారంతో మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమైనాయి.ఉదయం భోగి మంటలు తదుపరి సంక్రాంతి లక్ష్మి అమ్మవారికి వివిధ పంటలతో, కాయ కూరలతో అలంకరణ అర్చనలు జరిగాయి.మహిళలకు ముగ్గుల పోటీలు,పిల్లలకు భోగి పండ్లు కార్యక్రమం,హరిదాసుల సంకీర్తన విన్యాసాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ, ధర్మపత్ని సుగుణ లు,భవాని పీఠ ప్రత్యేక సలహాదారురాలు శ్రీమతి మల్లిక కిషోర్,కోశాధికారి శ్రీమతి సుభాషిణి దినేష్,కార్యదర్శి శ్రీమతి శర్వాణి బాలాజీ శర్మలు,సీనియర్ జర్నలిస్టులు వైవి ఆర్ కె కిషోర్,సీనియర్ జర్నలిస్టులు భవాని పీఠ వేద పండితులు బాలాజీ శర్మ,భవాని పీఠ సభ్యులు చింతలపూడి శ్రీహరి, శ్రీమతి కేశవ,చెన్న లక్ష్మి,హైదరాబాదుకు చెందిన ప్రముఖులు రైతు నాయకులు చంద్రశేఖర్,చిరంజీవిలు ఫణి సత్య శ్రీ గౌరీష్,ధాత్రి నాగ యోగ్నిక తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిండి వంటలను భక్తులకు పంపిణీ చేయడం జరిగింది.

# మసీదు ఆస్తుల రాబడిని దోచుకుంటున్న వ్యక్తులకు

## కొమ్ముకాస్తున్న వక్ఫ్ బోర్డు అధికారులు

- తక్షణ విచారణ చేయాలి
- ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్.

**గుంటూరు జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
కావలి పట్టణం జండా చెట్టు సెంటర్‌లో ఉన్న అహలే సున్నతుల్ జమాత్ మసీదుకు సంబంధించిన ఆస్తుల రాబడిపై తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నాయని, ఈ మసీదు నుండి నెలకు సుమారు రూ.80,000/– వరకు ఆదాయం వస్తున్నప్పటికీ, గత ఎనిమిది సంవత్సరాలుగా జమాత్‌కు ఎటువంటి లెక్కలు చూపించకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి (MHPS) కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు.ఈ మసీదుకు సంబంధించి మొత్తం 16 అంగళ్లు (షాపులు) ఉండగా, ఒక్కో షాపుకు సంబంధించి రూ.1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. అయితే ఈ అడ్వాన్స్‌లకు సంబంధించిన లెక్కలు, రశీదులు, అధికారిక రికార్డులు ఏవీ లేవని అన్నారు.ఈ విషయమై వక్ఫ్ బోర్డు అధికారులను ప్రశ్నించగా, "ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్టులు సబ్మిట్ చేయాల్సి ఉన్నా, మసీదు నిర్వాహకులు సబ్మిట్ చేయడం లేదని" అధికారులు సమాధానం ఇచ్చారని తెలిపారు. ఈ అంశంపై సమాచార హక్కు చట్టం (RTI) కింద దరఖాస్తు చేసినప్పటికీ, ఇప్పటివరకు వక్ఫ్ బోర్డు అధికారులు సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా, ఈ మసీదుకు సంబంధించిన 90 సెంట్ల భూమిని, మసీదు ఆస్తులను దోచుకుంటున్న వ్యక్తులు, అప్పటి మేనేజ్మెంట్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ అన్సర్ ద్వారా కుదవ పెట్టించినట్లు తెలిసిందని, ఇది పూర్తిగా వక్ఫ్ చట్టానికి విరుద్ధమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని వక్ఫ్ బోర్డు అధికారులకు, అలాగే చైర్మన్ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీన్ని బట్టి చూస్తే వక్ఫ్ బోర్డు అధికారులు అక్రమార్కులకు మాత్రమే కొమ్ముకాస్తున్నారనే అనుమానాలు



బలపడుతున్నాయని వ్యాఖ్యానించారు.ఈ అక్రమాలపై జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. అలాగే స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ గారికి, స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ గారికి అనేకసార్లు అర్జీలు పంపినప్పటికీ స్పందన లేకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు.కాబట్టి జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, మసీదు సొమ్మును దోచుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించని యెడల, మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేశారు.

# జర్నలిస్టుల అరెస్టు.. ను ఖండించిన

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్

**రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్**
**ప్రధాన కార్యదర్శి భీముడు నాయక్**



**హైదరాబాద్, జనవరి 14:(లక్ష్యం న్యూస్)**
NTV@ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ తోపాటు, ఇతర జర్నలిస్ట్ ల అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ బాదావత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్ లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జర్నలిస్ట్ లను, తీవ్రవాదుల, దేశద్రోహుల ల్లాగా రాత్రికి.. రాత్రి ఇండ్ల మీద పడి అరెస్ట్ చేయడం, ప్రయాణంలో ఉన్నవారిని కనీసం ఎక్కడున్నారో కూడా తెలియకుండా పట్టుకోవడం, పండుగ వేళ అని కూడా చూడకుండా ఆ.. కుటుంబాలలో తీవ్ర మనస్థాపానికి గురి చేశారన్నారు. తప్పు జరిగిందని భావిస్తే చట్ట పరంగా చర్యలు చేపట్టాలి.. ముందస్తు నోటీసులు అందజేసి..కోర్ట్ లో హాజరు పరచాలని, ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడం తగదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు

## కృష్ణవేణి విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ANU) అంతర కళాశాలల పురుషుల క్రికెట్ పోటీల్లో భాగంగా నిర్వహించిన ఎంపికల్లో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థి జి. ప్రవీణ్ కుమార్ ప్రతిభ చాటారు. బౌలింగ్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ప్రవీణ్ కుమార్, యూనివర్సిటీ ప్రధాన జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (PD) ఈదర ఆదిబాబు మాట్లాడుతూ.. ప్రవీణ్ కుమార్ ఈ నెల 27 నుండి ఫిబ్రవరి 2 వరకు కర్ణాటకలోని మంగుళూరు యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ జట్టుకు ఎంపికై కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన ప్రవీణ్ కుమార్‌ను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు అభినందించారు. దక్షిణ భారత స్థాయి పోటీల్లో కూడా రాణించి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక

## - జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుండాల రాకేష్



**నరసరావుపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ బి శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరసరావుపేటకు చెందిన ప్రముఖ కవి గుండాల రాకేష్ ను నియమించడం జరిగింది. కాగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నుంచి దీనికి సంబంధించిన నియామక ఉత్తర్వులు గుండాల రాకేష్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల రాకేష్ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా తెలుగు వెలుగుల పరిమళాలను వెదజల్లుతూ,ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కాక కువైట్ దుబాయ్ మలేషియా అమెరికా వంటి దేశాలలో అంతర్జాతీయంగా తెలుగు భాషాభివృద్ధికి అమూల్యమైన సేవలు అందిస్తున్న ప్రఖ్యాతిగాంచిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఎంపిక చేసిన ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ కి మరియు జాతీయ అధ్యక్షులు జి.ఈశ్వరి భూషణం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నని,ఈ అమూల్యమైన బాధ్యతను ఎటువంటి శక్తి లోపం లేకుండా అంతఃకరణ శుద్ధితో నిర్వర్తిస్తానని ప్రమాణం చేస్తున్నాననీ అన్నారు. గతం లో రెండు సార్లు నరసరావుపేటలో పల్నాడు కవితోత్సవం ఘనంగా నిర్వహించిన గుండాల రాకేష్ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికవ్వటం పట్ల పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పట్టణస్తులు పలువురు అభినందించారు.

# వైసీపీ నేతలు దహనం చేయాల్సిందిజీవోలు కాదు.. తమలోని

## విద్వేష లక్షణాలు.. వినాశనకర ఆలోచనల్ని: ప్రత్తిపాటి

- జీవోలు కాల్చినంత మాత్రాన.. పేదలకందే నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిలిచిపోదు.
- పీపీపీ విధానాన్ని దిల్లీలో ఆమోదించి..రాష్ట్రంలో వ్యతిరేకించడం వైసీపీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.



**చిలకలూరిపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
జగన్ మెప్పుకోసం వెంపర్లాడే క్రమంలో వైసీపీనేతలు రోజురోజుకీ విచక్షణా జ్ఞానం కోల్పోతున్నారు. ప్రజామోదం పొందిన పాలకుల నిర్ణయాల్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లో పలుచన అవుతున్నారు. పీపీపీ విధానంపై కోటిసంతకాల సేకరణ పేరిట ప్రజల్లో అభాసుపాలైనా వారిలో మార్పురాలేదు. భోగి మంటల్లో వైసీపీనేతలు దహనం చేసింది పీపీపీ జీవోలుకాదు.. ఏళ్లనుంచి వారిలో గూడుకట్టుకు పోయిన అసత్యాలు.. అబద్ధాలను. వైసీపీ నేతలు దహనం చేయాల్సింది పీపీపీ జీవోలు కాదు... తమలోని విద్వేష లక్షణాల్ని..వినాశకర ఆలోచనల్ని. ప్రజలు మెచ్చే పాలకుల నిర్ణయాలపై అసంతృప్తి.. తిరుగుబాటు, వైసీపీ సిద్ధాంతమా లేక జగన్ స్వార్థ రాజకీయమో ఆ పార్టీనేతలే చెప్పాలి. పీపీపీ మోడల్ సాధ్యాసాధ్యాలు, తద్వారా కలిగే ప్రయోజనాలపై కేంద్రం నియమించిన కమిటీసభ్యులుగా ఢిల్లీలో విధానాన్ని సమర్థించడం.. రాష్ట్రంలో వ్యతిరేకించడం వైసీపీ రెండు నాల్కల ధోరణి కాదా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రాద్ధాంతం.... ముమ్మాటికీ వైసీపీ విషప్రచారమే.

**జీవోలు కాల్చినంత మాత్రాన.. నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిలిచిపోదు.**

పీపీపీ జీవో ప్రతుల్ని కాల్చినంత మాత్రాన పేదలకు నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిర్ణయం నిలిచిపోదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య నమూనాతో కూడిన అభివృద్ధిని వ్యతిరేకించడమంటే... పేదల ఆరోగ్యంతో చెలగాటమాడటం.. రాష్ట్ర వైద్యరంగ ప్రగతికి తూట్లు పొడవడమే అవుతుంది. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే అంతుచిక్కని వ్యాధి నుంచి బయటపడనంతకాలం వైసీపీనేతలు ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, ప్రజల్లోచులకన అవుతూనే ఉంటారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

ప్రజా చైతన్యమే... **లక్ష్యం** తెలుగు దినపత్రిక

గురువారం ,15-1-2026

# వరకట్న నిషేధ చట్టం1961 అమలుపై అవగాహన, సమన్వయం పెంచాలి

## తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో అడ్వైజరీ బోర్డ్ కమిటీ ఏర్పాటు- ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్.

**రాజమహేంద్రవరం: జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరకట్న నిషేధ చట్టం1961ను సమర్థవంతంగా అమలు చేయడం, మహిళలపై వరకట్న వేధింపులను నివారించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా అడ్వైజరీ బోర్డ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరకట్న నిషేధ చట్టం1961 అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్/ కమిటీ చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా,మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రొహిబిషన్ ఆఫీసర్‌గా, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సభ్యులుగా,స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి ఐదుగురు సామాజిక కార్యకర్తలు (సోషల్ వర్కర్స్) సభ్యులుగా నియమించబడినట్లు మేఘా స్వరూప్ తెలిపారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలను పరిశీలిస్తూ ఇన్‌చార్జ్ జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, వరకట్న నిషేధ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చట్టం ఉద్దేశ్యం, శిక్షలు, బాధితులకు లభించే రక్షణ, సహాయక వ్యవస్థలపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

వరకట్న వేధింపులకు గురైన మహిళలు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే 'ఉమెన్ హెల్ప్‌లైన్ 181'కు సమాచారం




అందించవచ్చని, అదేవిధంగా మహిళలు శారీరక, మానసిక, సామాజిక వేధింపులకు గురైన సందర్భాల్లో 'సఖి వన్ స్టాప్ సెంటర్' ద్వారా ఉచితంగా అందించే న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పోలీసు సహాయ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు.

ఈ కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం వరకట్న నిషేధ చట్టం అమలులో శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం,పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఒకే దిశలో పనిచేయడం అన్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన మార్గనిర్దేశం అందించడం,ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుంది అని తెలియ చేశారు. వరకట్నానికి వ్యతిరేకంగా సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి చట్టంలోని నిబంధనలు, బాధ్యతలను స్పష్టంగా తెలియజేయాలని, వరకట్నం ఇవ్వడంతీసుకోవడం నేరమని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారి టి శ్రీదేవి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులైన ఐదుగురు సామాజిక కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలను యువత కొనసాగించాలి.

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.



**శ్రీకాకుళం: జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
మన తరువాతి తరాలకు ఆచార సాంప్రదాయాలను చేరవేసే భాద్యతను ప్రతీ ఒక్కరు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాకుళం లోని తన స్వగృహంలో భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన చెంచులతో ముచ్చటించారు. భోగి అందరికీ భోగభాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. కూటమి సర్కారు ప్రజారంజక పాలనలో ప్రతీ పల్లెలో సంక్రాంతి శోభ మెండుగా కనిపిస్తోందని, ప్రతీ ఇంట సిరుల సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. పుట్టిన ఊరికి పంచే మమకారమే నిజమైన సంక్రాంతి అని చెప్పిన రామ్మోహన్ నాయుడు.. భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, రంగవల్లులు, డూడూ బసవన్నలు, పతంగుల సందడులతో అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని, ధాన్యం కొనుగోళ్ళ విషయంలో ఎలాంటి జాప్యం, ఇతరుల ప్రమేయం లేకుండా సక్రమంగా చెల్లింపులు సత్వరం జరుగుతున్నాయని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో కూటమి సర్కారు ఏర్పాటు మొదలు విద్య, వైద్యం, ఉపాధి, పరిశ్రమలు అన్నింటా మెరుగైన వృద్ధి సాధిస్తున్నామని, విశేషంగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. ప్రధాని మోదీ తోడ్పాటుతో ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే కీలక ప్రాజెక్టులు మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని.. వ్యవసాయం, ఉపాధి విషయంలో విప్లవాన్ని చూస్తామని స్పష్టం చేశారు. భోగాపురం జూన్ కన్నా ముందే ప్రారంభిస్తామని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. దానికి అనుసంధానంగా శ్రీకాకుళం జిల్లాలో విస్తృతంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని అన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి సరికొత్త ఉత్తరాంధ్ర సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులతో పండుగను క్షేమంగా జరుపుకోవాలని, అంతే క్షేమంగా ప్రయాణాలను సాగించాలని కోరారు.

# మూడు మతాల సంగమం సంగమేశ్వర కొండ !







- బౌద్ధ వైష్ణవ శైవ మతాలతో విరజల్లుతున్న ప్రాంతం,
- లక్షలాది భక్తుల కొంగుబంగారం సంగమేశ్వర స్వామి దర్శనం,.
- బౌద్ధం పరిమళించిన నేల భక్తులు తండోపతండాలుగా రాక,
- ప్రభుత్వం ఆలనా పాలనాతో మెట్లకు గ్రిల్స్ ఏర్పాటు.
- పోలీసులు కొట్టుదిట్టమైన భద్రతా చర్యలు,
- నేటి నుండి సంగమేశ్వర యాత్ర ప్రారంభం,.

**ఆముదాలవలస, జనవరి 14, (లక్ష్యం న్యూస్)**
శ్రీకాకుళం రోడ్(ఆముదాలవలస) రైల్వే స్టేషన్ కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇది మూడు మతాల సంఘముగా దీనిని కొలుస్తారు ఇది ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస పంచాయతీలో ఉంది తాజాగా వంశోద్ధారకులు నిర్వాసితుల కోసం ప్రభుత్వం వెయ్యి కుటుంబాల కోసం స్థలం కేటాయించడం జరిగింది. ఇందులో 540 మంది ఇప్పటికే స్థలాలు తీసుకుని ఇల్లు నిర్మించుకొని జీవనాలు సాగిస్తున్నారు. ప్రాంతంలో కొండలు, కోనలతో చుట్టూ ఆహ్లాదకరమైన ప్రశాంతమైన వాతావరణంలో సంగమేశ్వరుడు కొండమీద కొలువుదీరాడు. ఇక్కడ ప్రతి సంక్రాంతి పర్వదినాన మూడు రోజులు పాటు యాత్ర నిర్వహిస్తుంటారు ఈ యాత్రకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి సంఘమయ్య యాత్రలో పాల్గొంటారు ఈ యాత్రకు ప్రసిద్ధమైన చరిత్ర ఉంది పూర్వము చోళులు కు సంబంధించి చరిత్ర ఉండడంతో సంఘం అయ్యకు ఇక్కడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. బౌద్ధ సంస్కృతికి జైన శైవ మతాలకు సంబంధించి కళ్ళ ముందు కనిపిస్తున్న ప్రతిరూపాలే చారిత్రక సంగమేశ్వర ఆలయం. సంగమేశ్వర ఆలయానికి చారిత్రక ప్రాధాన్యత ఉంది ఈ ఆలయానికి ప్రతి ఏడాది సంక్రాంతి, కనుము, ముక్కనుము లతో పాటు కార్తీక మాసంలో ఎక్కువ సంఖ్యలో భక్తులు సందర్శించడం జరుగుతుంది ఈ కొండపై హిందూ బౌద్ధ జైన మతాలకు చెందిన విగ్రహాలు ఉన్నాయి ఇవి మతసామరస్యానికి నిదర్శనం గా భావిస్తారు ఈ కొండను గోపకొండ అని కూడా పిలుస్తారు ఈ కొండ 12వ శతాబ్దం నాటిదని 1989 జూన్ 27న రాష్ట్ర పురావస్తు శాఖ సర్వేలో వెల్లడించారు జైన మతస్తులు తర్వాత బౌద్ధ మతస్తులు ఆ తర్వాత హిందువులు ఆ తర్వాత శైవ మతస్తులు ఈ కొండ ఆశ్రయించి తమ తమ మతాలు ఈ కొండపై ప్రచారం చేశారని చరిత్ర లు చెబుతున్నాయి ఈ ఆలయ ప్రాంతానికి సైలాడ కొండ అని,శిలాద పర్వతమని పిలుస్తారు పురాణ ప్రసిద్ధుడు శివ భక్తుడైన శిలాధిని పేరు ఆ పర్వతానికి ఎలా వచ్చిందో ఎవరికీ తెలియదు బౌద్ధ జైన శైవ మతాలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నందున మూడు మతాలకు సంఘమని కాలక్రమీన సంగమేశ్వర సంగమయ్య అనే పేరుతో ఆలయాన్ని పిలుస్తున్నారు. కొండమీద ఆలయానికి మెట్లు మీదగా వెళ్లాలి కొండ మెట్లు ఆరంభం వద్ద ఇరువైపులా రాతి విగ్రహాలు ద్వారపాలకుల బొమ్మలని అంటారు కొండపై తపస్సు పై లోని శివుని ప్రతిరూపం కనిపిస్తుంది ఆలయానికి పశ్చిమ వైపు మంచినీటి బావి ఉంది అంటే గతంలో జనజీవనం జరిగిందని తెలుస్తుంది కొండపై సమీపోలో రాతి విగ్రహాలు బౌద్ధ జైన మతాలకు ఆధారాలుగా భావిస్తున్నారు మెట్లు మీదుగా కొండ సగభాగంలోకి వెళితే గుహలోపల దిగంబర రాతి విగ్రహం ఉంది. దీని జైన మత తీర్థాంకురుడని కొందరు, భైరవ స్వామిగా మరికొందరు చెబుతుంటారు. జైనమత తీర్థాంకులనే నమ్మకం అధికంగా ఉంది. జై ను మత గురువులను తీర్థం కుర్లంటారు 24 మంది తీర్థంకుల్లో మొదటివాడు ఆదినాథ అని ఆఖరివాడు ఇక్కడ గుహలో ఉన్న పారిషనాథుడని భావిస్తూన్నారు. బౌద్ధ జైన మతాల అవైదిక ప్రచారాన్ని అరికట్టడానికి దైవ మతస్తులు కొన్ని చోట్ల శివాలయాలు నిర్మించారని చరిత్ర చెబుతుంది. ఇక్కడ జరిగా యాత్రకు జిల్లాలోని 13 మండలాల నుండి ప్రజలు భక్తులు పాల్గొనడంతో భోగి మకర సంక్రాంతి కనుమ కనుమ రోజుల్లో భారీగా యాత్ర సాగుతుంది ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపడతారు. ఇప్పటికే యాత్ర నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడంతో గురు, శుక్ర,శని వారం సంగమేశ్వర యాత్ర సందడి చేయనుంది.

# ఎం రాజపురం గ్రామ ఆర్చి ప్రారంభం.




**పాతపట్నం: జనవరి 14(లక్ష్యం న్యూస్)**
పార్వతిపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ స్వగ్రామం యం. రాజపురం గ్రామ అభివృద్ధిలో బాగంగా ఊరు ప్రారంభంలో తన తండ్రి మాజీ శాసనసభ్యులు నిమ్మక గోపాలరావు జ్ఞాపకార్ధంగా తన గోపాల్ రావు పేరు మీద తన అన్నయ్య మాజీ తోటపల్లి చైర్మన్ నిమ్మక పాండురంగా గారు మరియు జయకృష్ణ గారు తమ సొంత నిధులతో నిర్మించిన ఊరి యొక్క ఆర్చ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గర్భనా సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయుకులు కర్నెన అప్పల నాయుడు, పొదిలాపు కృష్ణ మూర్తినాయుడు, టీడీపీ వీరఘట్టం మండలం నాయుకులు ఉదయాన ఉదయ్ భాస్కర్, జాడ శ్రీధర్, జామి లక్ష్మి నారాయణ, బల్ల హరి, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, జనసేన వీరఘట్టం మండల సీనియర్ జనసేన నాయుకులు మత్స పుండరికం, రౌతు గోవిందా, సరిపల్లి అచ్యుత్ మరియు పాలకొండ నియోజకవర్గ వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, వీరామహిళలు ప్రజలు పాల్గున్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ కుటుంబ సభ్యులు



**ములుగు జిల్లా మేడారం (లక్ష్యం న్యూస్)**
లావుడియా కుటుంబ సభ్యులతో సమ్మక్క సారలమ్మను వనదేవతలను దర్శించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారద రామ్ నాయక్, తారాబాయి, రెవెన్యూ డిపార్ట్మెంట్ లావుడియా విజయ హేమ నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ లావుడియా వనిత గోవర్ధన్ నాయక్, కళ్యాణ్ శ్రీ విద్యా శ్రీకాంత్ జీవన శ్రీ సేవాగ్ లావుడియా చాంది దాసు నాయక్, సునీత సునీల్, కల్పన గోపాల్, కవిత జైపాల్, బాలు నాయక్ జ్యోతి, సరిత గణపతి, అజ్మీర ఆనంద రవి నాయక్, రజిత రాజన్న, రాజేష్ వెంకటేష్ అనిల్, పృద్వి సురేష్, లావుడియా విజయ రఘురాం, సంధ్యా సందీప్, సరిత సంతోష్, మాలోత్ సునీత హనుమంతు, వేణు, సరిత సజన్, సర్పంచ్ కిషన్ నాయక్, శ్రీకాంత్, సమ్మక్క సారలమ్మను మొక్కులు తీర్చుకున్నారు



# అప్పలరాజుపై పిడి యాక్ట్ అన్యాయం.. వెంటనే విడుదల చేయకపోతే 'రాష్ట్ర బంద్' తప్పదు

## సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్

**నరసరావుపేట జనవరి 14 (లక్ష్యం న్యూస్)**
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజా నాయకుడు, సిపిఎం నేత కామ్రేడ్ అప్పలరాజుపై అక్రమంగా పిడి యాక్ట్ (PD Act) మోపి జైల్లో బంధించడం దుర్మార్గమని సిపిఎం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు విజయకుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం నరసరావుపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో అప్పలరాజు విడుదలను కాంక్షిస్తూ రూపొందించిన గోడపత్రికను (వాల్ పోస్టర్) ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు ప్రజాస్వామ్య గొంతుకను నొక్కలేరు, ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం గళమెత్తే నాయకులను అరెస్టులతో, నిర్బంధాలతో భయపెట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకమని ఆయన విమర్శించారు. ఇటువంటి చర్యలతో ప్రజల గొంతును నొక్కడం ఎవరికీ సాధ్యం కాదని హెచ్చరించారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో సర్వస్వం కోల్పోతున్న ప్రజలకు గౌరవప్రదమైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలి కానీ, వారి తరపున పోరాడే వారిని ఇబ్బందులకు గురిచేసి సమస్యలను మరింత జటిలం చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పలరాజు అరెస్టుకు వ్యతిరేకంగా




రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి తన తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. పిడి యాక్ట్‌ను తక్షణమే ఎత్తివేసి ఆయనను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఇదే మొండి వైఖరిని అవలంబిస్తే, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఏకం చేసి అవసరమైతే 'రాష్ట్ర బంద్' కైనా వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO